


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
శనివారం, 12 జూలై 2025
పేజీలు 15

# కరుణించవా.. వరుణ దేవా..!

- నెలన్నరగా వర్షం కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలు
- విత్తనాలు సిద్ధం చేసుకుని ఇళ్లలో నిల్వ ఉంచుకున్న రైతులు
- మరో పది రోజుల్లో వర్షం రాకపోతే గగనమే అంటున్న రైతాంగం

మేఘుమా.. ఒక్క సారైనా కరుణించవా.. వరుణ దేవా... ఒక్క పదునైన వర్షం కురిపించవా.. అంటూ కదిరి డివిజన్లోని రైతాంగం వర్షం కోసం ప్రతి రోజు మేఘూల వైపు చూస్తోంది. నెలన్నర రోజులకు పైగా వర్షం జాడ కరువైంది. మే నెల చివరి వారంలోని రుతుపవనాలు వచ్చాయని.. సంవత్సరమంతా వర్షాలే.. వర్షాలు.. వాతావరణ శాఖ పేర్కొంది.



అయినా కూడా నెల రోజులకు పైగా గడుస్తున్నా నేటికీ వర్షం జాడ లేదు. ప్రతిరోజు మేఘూలు మబ్బులు కప్పుకోవడం జరుగుతున్న చినుకు రాలడం. ఇప్పటికే రైతులు తమ పంట పొలాలను సిద్ధం చేసుకోవడం.. ప్రభుత్వం సబ్సిడీ ధరతో అందజేసిన వేరుశనగ ను కొనుగోలు చేసి పంట సాగుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. వర్షం కురవడం ఆలస్యం పంట సాగు చేయడం పూర్తి సన్నద్ధమయ్యారు. వర్షం కురవకపోవడంతో వరుణ దేవా ఈసారి కూడా కరువేనా..

కదిరి, మేజర్ న్యూస్

02



## డేంజర్ యమ డేంజర్... జలకన్య ఎగ్జిబిషన్ భద్రమేనా...?

### ప్రమాణాలకు తిలోదకాలు.. ప్రమాదాల పరికరాలు...?

- భయాందోళనకు గురి చేస్తున్న సునామి సక్సెస్ రేట్...
- వంద రూపాయల ఎంట్రీ ఫీజ్..
- పంచాయతీ.. ఫైర్.. హెల్త్.. ఫుడ్ సేఫ్టీ.. అన్ని శాఖల అనుమతులు ఉన్నాయి.. ప్రధానంగా జిఎస్టి అనుమతి ఉంది
- ఫైనల్ ఆర్డర్ కలెక్టర్ ఇవ్వడమే తరువాయి...
- అన్ని అనుమతులు ఉన్నట్లు అధికారులు ప్రత్యక్షంగా స్పష్టం చేయకపోవడం గమనార్హం..

04

కోవెల గుట్టపల్లి గ్రామంలో

## లోవోల్టేజ్‌తో ఇబ్బందులు

### ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోని వైనం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని కోయిల గట్టుపల్లిలో విద్యుత్తో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నారని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పలుమార్లు విద్యుత్ అధికారులకు మరో పెట్టుకున్న పట్టించుకోలేదన్నారు జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి కూత వేటు దూరంలో ఉన్న ఈ గ్రామానికి గత కొన్నిరోజులుగా లో వోల్టేజ్‌తో సమస్యలు ఎదుర్కొంటున్నామని ప్రజలు చెపుతున్నారు సుమారు 400 కుటుంబాలు నివసిస్తున్న గ్రామానికి అదనంగా మరో విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని

మిగతా 3లో

## కొలిక్కి రాని దొంగ నోట్ల వ్యవహారం!




20 ఏళ్లుగా సాగుతున్న విచారణ

- నత్తే నయం అంటూ తీవ్ర విమర్శలు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగులు
- గుట్టు చప్పుడు కాకుండా పుట్టపర్తికి బదిలీ
- నాగేంద్ర విషయంలో నిబంధనలను పక్కకు పెట్టారా..?




విద్యుత్ శాఖలో అతను ఒక కీలక ఉద్యోగి. ధర్మవరం విద్యుత్ రెవెన్యూ సెక్షన్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న నాగేంద్ర 2005 సంవత్సరంలో తన అత్యంత ప్రతిభను వినియోగించి ఏకంగా విద్యుత్ వినియోగదారులు చెల్లించిన డబ్బులలో దొంగ నోట్లను పెట్టి నిందితుడుగా ఖరారు అయ్యాడు. ఈ వ్యవహారంలో అతనితోపాటు కీలకంగా వ్యవహరించిన కిందిస్థాయి ఉద్యోగుల నుంచి పై స్థాయి ఉద్యోగుల వరకు ఎవరి వాటా వారు తీసుకున్నారు. అయితే ఇప్పుడే అసలైన కథ మొదలవుతుంది. ఈ వ్యవహారం జరిగి 20 సంవత్సరాలు గడుస్తున్నా కనీసం దీనిపై విచారణ కానీ ఎలాంటి పురోగతి లేకుండా ఎవరికి వారు చేతులు దులుపుకున్నారు.

అనంతపురం టౌన్, మేజర్‌న్యూస్

02

## పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక మండల పరిషత్ లోని సమావేశ మందిరం నందు పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ 2.0 పైన మండలంలోని ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయం వారికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలు 2023 - 2024 ఆర్థిక సంవత్సరం కు సంబంధించిన వాటిపై శిక్షకులు వర్లశంకర్ క్లుప్తంగా వివరించడమైనది. అదేవిధంగా వారి వారి డిపార్ట్మెంట్ల వారు గ్రామపంచాయతీ నుంచి మండల వరకు డేటా కలెక్షన్ అనేది తప్పనిసరిగా క్లారిటీగా ఇవ్వాలని అందరికీ తెలియజేయడమైనది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలు బలోపేతం చేయడానికి మరియు అభివృద్ధి పథంలో నడిపించడానికి మంచి అవకాశం, ఈ పంచాయతీ అడ్వాన్స్ మెంట్ ఇండెక్స్ 2.0 వలన గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించుటకు మంచి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏవో పృథ్వి సాగర్ డాక్టర్ కార్తీక్ రెడ్డి, ఈ ఓ ఆర్ డి శివరంజని, ఐసిడిసి సూపర్వైజర్ రమాదేవి, ఆర్డబ్ల్యూఎస్ జేఈ హర్షవర్ధన్ రెడ్డి, ఏపీవో మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు మరియు అన్ని శాఖల అధికారులు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి బూత్ లెవెల్ శిక్షణ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలోని శంకరానంద డిగ్రీ కళాశాలలో శుక్రవారం సచివాలయ సిబ్బందికి బూత్ లెవెల్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆర్డీవో శ్రీనివాసులు, తహశీల్దార్ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహమ్మద్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఓటర్ల నమోదు, ఎన్నికల జాబితాల కచ్చితత్వం, డిజిటల్ టూల్స్ వినియోగం, ఎన్నికల నియమావళిపై అవగాహన వంటి అంశాలపై దృష్టి సారించాలని వారు సూచించారు. శిక్షణ తరగతులలో భాగంగా పోలింగ్ కేంద్రం నెంబర్ 93 నుండి పోలింగ్ కేంద్రం నెంబర్ 138 వరకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ జరిగినది. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ లకు సూచనలు ఇవ్వడం జరిగినది.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### వజ్రకరూర్ పిహెచ్సి ఆకస్మిక తనిఖీ




వజ్రకరూర్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం కలిగేలా బాధితులకు, రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ మేనేజ్మెంట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి డాక్టర్లకు సూచించారు. వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆరోగ్య మిషన్ మేనేజ్మెంట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం మేనేజర్ కిషోర్ తో కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సంబంధిత రికార్డులు, వార్డులు పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేసి ఆయన డాక్టర్ తేజస్విని, ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వైద్య సేవలపై డాక్టర్లకు, ఆరోగ్య సిబ్బందికి అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. అంతకుమునుపు ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీలో ఆరోగ్య మిషన్ మేనేజ్మెంట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు సత్యనారాయణ, సూపర్వైజర్లు సుశీలమ్మ, నాగ శంకర్, జూనియర్ అసిస్టెంట్ మౌనిక, ల్యాబ్ టెక్నీషియన్ లలిత, ఫార్మసిస్ట్ రామచంద్ర నాయక్, హెల్త్ అసిస్టెంట్ నాగరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరుణించవా.. వరుణ దేవా..!

▸ మొదటి పేజీ తరువాయి

కదిరి ప్రాంతా రైతాంగం లోలోన మదన పడుతున్నారు. గత ఏడాది ఈ సమయానికి చాలామంది రైతులు పంటలు సాగు చేయడం జరిగింది. ఇప్పటి వరకు ఒక హెక్టార్ పంట కూడా సాగు చేయని వైనం కొనసాగుతోంది. మరో 10 రోజులు వర్షం కురవకపోతే వేరుశనగ పంట సాగుచేసిన లాభం ఉండక పోవచ్చు అన్న అభిప్రాయాన్ని వ్యవసాయశాఖ అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

### ఆలస్యం అయితే ప్రత్యామ్నాయ పంటలే సాగు

మరో 10 రోజుల్లో వర్షం రాకపోతే ప్రత్యామ్నాయ పంటలు సాగుకు రైతులు మొగ్గు చూపే అవకాశం ఉంది. వేరుశనగ ను కొనుగోలు చేసిన రైతులు పంట సాగు చేస్తే ఇబ్బంది అని.. ప్రత్యామ్నాయ పంటలైన కంది, అలసంద, ఉలవ, ఆముదం పంట వైపు రైతులు మొగ్గు చూపే అవకాశం ఉంది. పంట నష్టపోవడం కంటే ప్రత్యామ్నాయ పంటలు సాగేమేలన్న ఆలోచనకు రైతన్న లో వచ్చారు.

### ఈసారి కూడా కరువేనా?

వ్యవసాయ జూదంలో రైతులు ప్రతి ఏటా ఓడిపోవాల్సి వస్తుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులకు పైగా కావస్తున్న ఒక్క పదును వర్షం కురవలేదు. పంట సాగు కాలం దాటిపోతున్నాడంతో ఈ ఏడాది కూడా కరువు ఛాయలే కనిపిస్తున్నాయని గ్రామ రైతాంగం వాపోతోంది. పంటల సాగు కోసం ఇప్పటికే భూములు సిద్ధం చేసుకోవడం జరిగిందని, వర్షం పడినా కూడా



ప్రయోజనం అంతంత మాత్రమేనని.. ధైర్యంగా పంట సాగు చేస్తే నష్టాలే ఉంటా యంటూ కొందరు రైతులు పేర్కొంటున్నారు. ఈసారి కూడా మళ్లీ కరువేనని.. రైతులు ఆవేదనగా ఉంది.

### వలస బాట తప్పదా?

ఇప్పటికే కదిరి డివిజన్ పరిధిలో సగానికి పైగా గ్రామాల వాసులు నగరాలకు వలస బాట పట్టారు. వర్షం పడని కారణంగా.. గ్రామాలలో ఇక ఉండలేమని.. బెంగళూరు, హైదరాబాద్,తిరుపతి నగరాలకు రైతులు వలస బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఖరీఫ్ కాలం ప్రారంభమై నెల రోజులకు పైగా వర్షం కురవక.. కాలం కలిసి రాక రైతులు కుటుంబాల పోషణకై వలస బాట నగరాల బాట పట్టడం తప్పనిసరిగా మారింది.

# కొలిక్కి రాని దొంగ నోట్ల వ్యవహారం!!

▸ మొదటి పేజీ తరువాయి

ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించి డబ్బులను పూర్తిగా చేతులు మారేలా చేసిన ఉద్యోగి కేవలం ధర్మవరం సబ్ డివిజన్ నుంచి అనంతపురం కు బదిలీ అయ్యాడు తప్ప కనీసం అతనిపై ఎలాంటి శాఖ పరమైన కానీ చట్టపరమైన కానీ చర్యలు తీసుకోలేదు. ఇందులో పెద్ద తలకాయలు ఉండడంతో వ్యవహారం తీవ్రంగా మారుతుందనే ఉద్దేశంతో ఏకంగా ఎలాంటి విచారణ చేయకుండా తూతూ మంత్రంగా మొత్తం వ్యవహారాన్ని పక్కన పెట్టేశారంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




### ఉన్నతాధికారుల కనుసన్నలలో వ్యవహారం

ఈ వ్యవహారంలో ఉన్నతాధికారుల కనుసన్నలలో ఈ వ్యవహారం అత్యంత గోప్యంగా ఎలాంటి ముందస్తు పురోగతి లేకుండా చక్కబెట్టారని ఇందుకోసం కిందిస్థాయి నుంచి ఏకంగా కార్పొరేట్ స్థాయి వరకు ఇందులో కీలకంగా వ్యవహరించిన విజిలెన్స్ అధికారులు సైతం ఎవరి వాటా వారు తీసుకున్నారని దీనితో నాగేంద్ర అనే ప్రస్తుత విద్యుత్ శాఖ ఉద్యోగి కేవలం సబ్ డివిజన్ మార్పు చేసి అతనికి ప్రస్తుతం అత్యంత కీలకమైన శాఖలో ఉద్యోగ బాధ్యతలను అప్పగించడం పై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. అతని వ్యవహారంలో ఉన్నతాధికారుల కనుసన్నలలోనే ఈ వ్యవహారం జరిగిందని దీంతో అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అంతా పథకం ప్రకారం గుట్టుచప్పుడు కాకుండా చక్కబెట్టారని విమర్శిస్తున్నారు. పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చినా కనీస చర్యలు తీసుకోకపోవడంపై ఉద్యోగులు ఉద్యోగ సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా విద్యుత్ శాఖలో పదుల రూపాయల నుంచి వందల రూపాయలు అవినీతి అక్రమాలకు పాల్పడితే తీవ్రమైన చర్యలు ఉంటాయని పెద్ద ఎత్తున వార్తలు ఉన్నాయి. కానీ ఇక్కడ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నత స్థాయి అధికారులు ఇందులో కీలకంగా వ్యవహరించడంతో వారిపై చర్యలు తీసుకునేందుకు కూడా ఉన్నతాధికారులు వెనకాడినట్లుగా విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారంలో పోలీసు శాఖ కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విచారణ తూతు మంత్రంగా జరిపిందంటూ విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన నాగేంద్ర పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి అతనిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రస్తుతం నిర్వహిస్తున్న విధులనుంచి తప్పించాలని పెద్ద ఎత్తున ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

### గుట్టుచప్పుడు కాకుండా పుట్టపర్తికి బదిలీ

విద్యుత్ శాఖ పరిధిలో ధర్మవరం సబ్ డివిజన్ లో దొంగ నోట్ల వ్యవహారం పై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారి గుట్టుచప్పుడు కాకుండా నాగేంద్ర అనే ఉద్యోగిని పుట్టపర్తికి ఆగమేఘాలపై బదిలీ చేశారు. ఈ విషయంలో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అతనిపై తీవ్రవిమర్శలు వస్తున్న నేపథ్యంలో ఈ వ్యవహారాన్ని అత్యంత గుట్టు చప్పుడు కాకుండా బదిలీ చేశారంటూ విమర్శిస్తున్నారు. అదేవిధంగా విద్యుత్ శాఖలో బై ఫర్ కేషన్ జరుగుతున్న నేపథ్యంలో గత 20 ఏళ్ల నుంచి ఇక్కడే ముఖం వేసుకున్న ఉద్యోగిని మార్చడంలో నిబంధనలు అడ్డువస్తున్నాయని చెప్పిన విద్యుత్ శాఖ ఉన్నతాధికారి ప్రస్తుతం నాగేంద్రను గుట్టుచప్పుడు కాకుండా బదిలీ చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



# ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - డాక్టర్ మహమ్మద్ షరీఫ్

కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సాహిక్ మహమ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య జనాభా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి డాక్టర్ షరీఫ్ మాట్లాడుతూ గర్భధారణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, గర్భధారణ నియంత్రణ, జనాభా నియంత్రణ, జనాభా పెరుగుదల వంటి విషయాలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యం కోసం మంచి ఆహారాన్ని తీసుకోవడంతో పాటు పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతను క్రమం తప్పకుండా పాటించాలని సూచించారు. పలు ఆరోగ్య విషయాల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాహిక్ మహమ్మద్ షరీఫ్, డాక్టర్ రాజు డాక్టర్ నిరీష స్టాఫ్ నర్సులు రామ సుబ్బమ్మ, అన్నపూర్ణ, ధనలక్ష్మి వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# బీటీపీలో పడి ఇద్దరు వ్యక్తులు మృతి



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం, గుమ్మగట్ట మండలంలోని బీటీ ప్రాజెక్టులో పడి ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన ఒకరోజు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు . కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు రాయదుర్గం పట్టణం, నాగులకట్ట బావి వీధికి చెందిన ఇస్మాయిల్ కుమారుడు షేక్ మన్సూర్ భాష (35), కర్నాటకలోని చిత్రదుర్గం జిల్లా, మొలకాల్మూరు తాలూకా రాంపురం గ్రామానికి చెందిన అక్బర్ వలి కుమారుడు అక్బర్ జబీవుల్లా (28) ఇద్దరు కలిసి గురువారం బీటీపీ ప్రాజెక్టును చూడడానికి వెళ్లారు. ప్రాజెక్టులోకి దిగి చేపలు పట్టే ప్రయత్నంలో కాలు జారి డ్యాంలో పడిపోయారు. ఈ సంఘటనను ఎవరూ గమనించలేదు. గురువారం రాత్రి అయినా ఇంటికి రాకపోయేసరికి బంధువుల ఇళ్లల్లో కుటుంబ సభ్యులు ఆరా తీశారు. బీటీపీకి వెళ్లిన వారు ఇంటికి రాలేదని, ప్రాజెక్టు వద్దకు వెళ్లి కలియతిరుగుతుండగా డ్యాంలో శవాలై అగుపించినట్లు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్ఐ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో మృతదేహాలను వెలికి తీయగా వారు గుర్తించారు. రాయదుర్గం ప్రభుత్వాసుపత్రిలో పోస్టు మార్టం చేయించి, మృత దేహాలను కుటుంబసభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. బంధువు దాదాపీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారిస్తున్నట్లు ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు.

# గుమ్మగట్టలో వైభవంగా ముగిసిన మొహరం వేడుకలు

## జలధికి తరలి వెళ్లిన పీర్లు



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండల కేంద్రంలో ఐదు రోజులుగా మొహరం వేడుకలు శుక్రవారంతో ముగిశాయి గురువారం పీర్ల చావడీలో పెద్ద సర్కస్ కార్యక్రమం భాగంగా పెద్ద వన్నూరు స్వామి పేర్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం భర్త లు మొక్కుబడుతో మేళాలు తప్పెళ్ళతో చదివింపులు చదివించి స్వామివారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. అగ్నిగుండంలో మొక్కుబడిన వారు పెద్ద పెద్ద వృక్షాలు మోద్దులు అగ్నిగుండంలోకి వేసి మొక్కలు తీర్చుకున్నారు. తెల్లవారుజామున పెద్ద వన్నూరు స్వామి పీర్ల స్వాములు అధిగుండంలో ప్రవేశించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తెల్లవారుజామున వన్నూరు స్వామి పీర్లను దర్శించుకున్నారు. శుక్రవారం సాయంత్రం వన్నూరు స్వామి పీర్ల స్వాములను పులి వీధిలో గుండా మేళాలతో తప్పెట్లతో ఊరేగింపుగా వెళుతూ భక్తులు కోరిన కోర్కెలు పరిష్కారాలు తెలుపుతూ జలిదికి తరలి వెళ్లారు. మొహరం పండుగ సందర్భంగా యువకులు తప్పెర్లతో సా హుస్సేన్ దుస్సేన్ అంటూ ఈలలు వేస్తూ చిందులు వేస్తూ ఉల్లాసంగా ఉత్సాహంగా ఆలాయి ఎగురుతూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం సాయంత్రం వన్ స్వామి పీర్ల జలదికి తరలి వెళ్లడంతో వైభవంగా మొహరం వేడుకలు ముగిశాయి. ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఈశ్వర్ నాయక్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వన్నూరప్ప, కురాకుల తిప్పేస్వామి, సి మల్లి, రాఘవేంద్ర రెడ్డి రాధాకృష్ణ, గురుమూర్తి పి మంజునాథ, భక్తాదులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధమైన కుటుంబం శ్రేయస్కరం

## డా.ఈ.బీ.దేవి.డియంహెచ్ఓ



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ ఈబీ దేవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము జూలై 11, వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భముగా వివిధ ప్రచా ర కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుందని ఈ సంవత్స రం థీమ్ , "ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భధాం ణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం, అవసరమని ప్రజలలోకి తీసుకెళ్లడానికి, వివిధ ప్రచార కార్యక్ర మాలు జిల్లా వ్యాప్తంగా బ్యానర్లు పోస్టర్లు, మీడియా ఉపయో గించి జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు జరుపుకోవడం జరుగుతుందని ప్రస్తుతము యువ జనాభా సంఖ్య తగ్గుతున్న కారణంగా ప్రతి ఒక్క దంపతులు తప్పనిసరిగా సంతానాన్ని పొందాలని తద్వారా ఆరోగ్యవంతమైన యువ జనాలు పెరిగి దేశానికి అవసర మగు పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చా రు. అంతేకాక బాల్యవివాహాలు పూర్తిగా అరికట్టాలని దంపతులు ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భదారుల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అందరం పాటించాలని తద్వారా ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. క్రమబద్ధమైన గర్భవతుల పరీక్షలు, పోషకాహారం ఆస్పత్రి ప్రసవాలు, నవజాతశిశు సంరక్షణ, తల్లిపాలు అనుబంద ఆహారం వంటి వాటి ఆవశ్యకతను తల్లులకు తెలియజేసి మాతృ శిశు మరణాలు అరికట్టడానికి ఆరోగ్య సిబ్బంది దీక్షతో పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ జిల్లాలో, ముగ్గురు పిల్లలు కలిగిన దంపతులకు లాటరీ ద్వారా, ఎంపిక చేసి వారికి, కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతి పాటించిన వారికి ఇద్దరికీ చొప్పున 5000 రూపాయలు, కుటుంబ నియంత్రణ శ్వాసత పద్ధతులు చేసుకున్న వారికి ఒక్కరికి 5000 రూపాయలు, గైనకాలజిస్ట్ కు 8000 రూపాయలు, ఏ యన్ యం లకు, యంఎల్‌హెచ్‌పి లకు, ఆశాలకు, ఆర్ యం ఎన్ సి ఎస్ కౌన్సిలర్స్ లకు ఒకొక్కరికి 2500 పారితోషికం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ మహ్మద్ రఫీ, ఎచ్ఈఈఓ నాగరాజు,డెమో త్యాగరాజు, డిప్యూటీ ఎచ్ఈఓ గంగాధర్, పియంఓ నాగన్న,సునీల్ ,లక్ష్మీనరసమ్మ, వేణు, వెంకటేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కోవెల గుట్టపల్లి గ్రామంలో లోవోల్టేజ్‌తో ఇబ్బందులు

▸▸ మొదటి పేజీ తరువాయి

అధికారులకు చెపుతున్న పెడచెవి పెడుతున్నారన్నారు పట్టణ సమీపంలో పలుచోట్ల దిష్టిబొమ్మల డీపీలు వృధాగా ఉన్న వాటిని ఏదో డిపిని తరలించి సమస్య పరిష్కరించవచ్చున్నారు డీపీలు లేవని విద్యుత్ అధికారులు పట్టించుకోలేదని వృధాగా ఉన్న డిపిను తరలించి సమస్య పరిష్కరిష్కరించవచ్చని విద్యుత్తులో వోల్టేజ్ డీపీలు పనిచేయడం కొందరివి టీవీలు పనిచేయకపోవడం కొన్ని టీవీలు కాలిపోతున్నాయని మోటర్లు రన్నింగ్ లేకపోవడం తగునీటికి ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు వెంటనే గ్రామంలో మరో డిపిని ఏర్పాటు చేయకపోతే జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గ్రామ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

# కేంద్రమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గజ్జల పృథ్వి నాథ్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ని తిరుమలలో బీజేవైఎం రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ గజ్జల పృథ్వి నాథ్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి బండి సంజయ్ తన పుట్టినరోజు సందర్భంగా ఆయన కుటుంబ సమేతంగా శ్రీవారి దర్శనానికి శుక్రవారం తిరుమలకు చేరుకున్నా రు. ఈ సందర్భంగా గజ్జల పృథ్వినాథ్ రెడ్డి తిరుమలలో ఒక కార్యాలయంలో ఆయనను సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రితో కలిసి శ్రీవారిని దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు కమిటీ సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్థిక మంత్రి పయ్యావుల కృషితో... అభివృద్ధి పనులకు మహర్దశ

## ఇందిరా నగర్ లో రోడ్డు, కల్వర్టు పనులకు భూమి పూజ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కృషితో పట్టణంలో అభివృద్ధి పనులకు మహర్దశ పట్టుకుందని, అంతర్గత రహదారులు, మురికి కాలువలు, కల్వర్టుల నిర్మాణాలకు కేశవ్ పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం హర్షనీయమని పంచాయతీ గౌరవ సభ్యులు మీనుగ రామాంజనేయులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరా నగర్ లో వార్డు సభ్యులు రామాంజనేయులు తెదేపా శ్రేణులతో కలిసి భూమి పూజలు నిర్వహించి రోడ్డు, కల్వర్టు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బడి పిల్లలతో పాటు కాలనీవాసులు రాకపోకలు సాగించేందుకు తీవ్రమైన ఇబ్బందులు పడినట్లు వాపోయారు. అక్కడ తరచూ ప్రమాదాలు చోటు చేసుకోవడంతో కిందపడి చాలామంది గాయాలతో ఆసుపత్రికి వెళ్లినట్లు గుర్తు చేశారు. ఇందిరానగర్ లో రోడ్డు, కల్వర్టు వేయించాలని గతంలో పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని, గత వైకాపా ప్రభుత్వం అభివృద్ధి పనులను గాలికి వదిలేసిందని వార్డు సభ్యులు విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పట్టణంలోని అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. అందులో భాగంగా కేశవ్ ప్రత్యేక చొరవతో రోడ్డుతో పాటు కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని కొనియాడారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన ఆర్థిక మంత్రి కేశవ్ కు ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులకు కాలనీ వాసుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు చెంగల వీరేష్ బాబు, చెంగల మోహన్, కటికం నాగరాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పంచాయతి పురోగతి పై సమావేశం



**కూడేరు మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం యందు,మండల స్థాయి శిక్షణ సమావేశము నిర్వహించడం జరిగినది. ఇందులో ముఖ్యంగా పంచాయతీల అభివృద్ధిపై తొమ్మిది సూచనలు గ్రామ పంచాయతీలు స్వతహాగా పరిపాలించుటకు కావలసిన వనరులు ఏర్పాటు చేసుకోవడం గ్రామపంచాయతీల పరిశుభ్రత పచ్చదనం ఇంకా గ్రామపంచాయతీ అభివృద్ధి కావలసిన విషయంలన్నీ చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కుళాయి స్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగింది..

# రాకెట్లలో ప్రపంచ జనాభా దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం, అంతరం అనే నినాదంతో గ్రామస్తులతో కలిసి ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించాలని సూచించారు. ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం కండోమ్ లు, అంతర ఇంజక్షన్, మధ్యంతర ఐ యు సి డి గర్భ నిరోధక మాత్రలు లాంటివి వాడాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వర్ణలత, స్టాఫ్ నర్సులు, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ, ఎల్ టి విజయ ప్రసాద్, గౌస్ పీరా తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధమైన కుటుంబం శ్రేయస్కరం : డాక్టర్ కార్తీక్ రెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం డాక్టర్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భముగా వివిధ ప్రచార కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం థీమ్ ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం అవసరమని, దీన్ని ప్రజలలోకి తీసుకెళ్లడానికి, వివిధ ప్రచార కార్యక్రమాలు, మండల వ్యాప్తంగా, బ్యానర్లు, పోస్టర్లు మరియు మీడియా ఉపయోగించి వారం రోజుల పాటు జరుపుకోవడం జరుగుతుందన్నారు. క్రమబద్ధమైన గర్భవతుల పరీక్షలు, పోషకాహారం, ఆస్పత్రి ప్రసవాలు, నవజాత శిశు సంరక్షణ, తల్లిపాలు అనుబంధ ఆహారం వంటి వాటి ఆవశ్యకతను తల్లులకు తెలియజేసి మాతృ, శిశు మరణాలు అరికట్టడానికి ఆరోగ్య సిబ్బంది దీక్షతో పనిచేయాలన్నారు. ఈ జిల్లాలో ముగ్గురు పిల్లలు కలిగిన దంపతులకు లాటరీ ద్వారా ఎంపిక చేసి వారికి, కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతి పాటించిన వారికి ఇద్దరికీ చొప్పున 5,000 రూపాయలు, కుటుంబ నియంత్రణ శాశ్వత పద్ధతులు చేసుకున్న వారికి ఒక్కరికి 5,000 రూపాయలు, గైనకాలజిస్ట్ కు 8,000 రూపాయలు, ఏయన్ఎంలకు, యంఎల్హెచ్పిలకు, ఆశాలకు, ఆర్యంఎన్సిఎస్ కౌన్సిలర్స్ లకు ఒకొక్కరికి రూ.2,500లు పారితోషికం అందించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రపంచ జనాభా దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏవో పృథ్వి సాగర్, ఆర్డబ్ల్యూఎస్ జెఈ హర్షవర్ధన్ రెడ్డి, ఐసిడిసి సూపర్వైజర్ రమాదేవి, సూపర్వైజర్ వెంకటరమణ, ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# డేంజర్ యమ డేంజర్?

# జలకన్య ఎగ్జిబిషన్ భద్రమేనా..?

ప్రమాణాలకు తిలోదకాలు.. ప్రమాదాల పరికరాలు...?


భయాందోళనకు గురి చేస్తున్న సునామి సక్సెస్ రేట్...

వంద రూపాయల ఎంట్రీ ఫీజ్..

పంచాయతీ.. ఫైర్.. హెల్త్.. ఫుడ్ సేఫ్టీ.. అన్ని శాఖల అనుమతులు ఉన్నాయి.. ప్రధానంగా జిఎస్టి అనుమతి ఉంది

ఫైనల్ ఆర్డర్ కలెక్టర్ ఇవ్వడమే తరువాయి...

అన్ని అనుమతులు ఉన్నట్లు అధికారులు ప్రత్యక్షంగా స్పష్టం చేయకపోవడం గమనార్హం..



**జలకన్య ఎగ్జిబిషన్...**
భద్రత విషయంలో ఉత్పన్నమవుతున్న అనుమానాలు.. ఎన్ఓసి ల వ్యవహారాల గురించి ఆయా శాఖల అధికారుల వివరణతో పాఠకుల ముందుకు నేటి దినపత్రిక సూర్య తీసుకొస్తుంది.






అనంతపురం జిల్లా కేంద్రంలోని రుద్రంపేట జాతీయ రహదారి 44 సమీపంలో బెంగళూరుకు చెందిన ఎగ్జిబిషన్ ఫ్రాంచైజీ వారు జలకన్య ఎగ్జిబిషన్ పేరిట ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ భద్రమేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2018 వ సంవత్సరం అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో జరిగిన జైంట్ వీల్ ప్రమాదం నేటికీ అందర్నీ కలవరపెడుతోంది. ఆ సందర్భంలో ఎలాంటి ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడంతో ప్రమాదానికి తాము కారణం కాదంటే తాము కారణం కాదని వివిధ శాఖల అధికారులు తప్పించుకొని ప్రయత్నం చేసిన విషయం విధితమే. ఇదే నేపథ్యంలో జలకన్య ఎగ్జిబిషన్ ఎంతవరకు సురక్షితమన్న ప్రశ్నకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ( ఎన్ ఓ సి) ఇవ్వాల్సిన అన్ని శాఖల అధికారులు సమాధానం చెప్పి తీరాలి. అలా చెప్పకుండా ఎగ్జిబిషన్ ప్రారంభిస్తే 2018 సంవత్సరం వంటి దుర్ఘటన పునరావృతమైతే అందుకు ఆయా శాఖలలోని సంబంధిత అధికారులు కచ్చితంగా బాధ్యత వహించాలి. జలకన్య ఎగ్జిబిషన్ లో అక్కడ ఏర్పాటుచేసిన ఆట పరికరాలు ఎంతో ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. జెయింట్ వీల్ ఉన్న ఎత్తు మరింత ప్రమాదకరంగా ఉంది. ఇక్కడ ఏ శాఖ అధికారి వచ్చి ఆట పరికరాల బోల్ట్ ఫిట్నెస్ పరీక్షించి సర్టిఫికెట్ ఇచ్చినట్లు మీడియాకు అయితే సమాచారం లేదు. ఇక సునామి పరికరం ఎంతో ప్రమాదకరంగా ఉంది. దీని సక్సెస్ రేట్ పై కూడా ఎన్నో అనుమానాలు ఉండడంతో భయాందోళన కలిగిస్తోంది.



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

జలకన్య ఎగ్జిబిషన్ కు అన్ని అనుమతులు ఉన్నాయా అని మీడియా ప్రశ్నించగా.. పంచాయతీ, ఫైర్, హెల్త్, ఫుడ్ సేఫ్టీ అన్ని శాఖల అనుమతులు ఉన్నాయని చెప్పారు. మరి ఎంట్రీ ఫీజు ఒక్కొక్కరికి వంద రూపాయలు పెట్టడమేంటని ప్రశ్నించగా.. తమకు జీఎస్టీ అనుమతి కూడా ఉందని, లోపల విక్రయించే వస్తువులు కూడా అధిక ధరలు ఉన్న జీఎస్టీ చూసుకుంటుందన్నారు. అయితే ఫైనల్ ఆర్డర్ కలెక్టర్ వద్ద ఉందని, కలెక్టర్ ఆర్డర్ రావడమే తరువాయిగా చెప్పుకొచ్చారు. అయితే జలకన్య ఎగ్జిబిషన్ నిర్వాహకులు చెబుతున్న ఎన్ఓసీల విషయం వాస్తవమా కాదా అన్నది ఆయా శాఖల అధికారులు ప్రత్యక్షంగా మీడియాకు నిర్ధారించకపోవడం గమనార్హ ం.

**పంచాయతీ.. ఫైర్.. హెల్త్.. ఫుడ్ సేఫ్టీ.. ప్రధానంగా జీఎస్టీ అనుమతి ఉందట..! ఫైనల్ ఆర్డర్ కలెక్టర్ ఇవ్వడమే తరువాయి..**

# ధర్మవరం అభివృద్ధి మా ధ్యేయం.. సేవే మా సంకల్పం





**గత ఐదు ఏళ్ల అరాచక పాలనకు తెర కూటమి చేతుల్లోకి ధర్మవరం అభివృద్ధి : - మంత్రి సత్య కుమార్ యాదవ్**

**వైసీపీ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా మారిన మంత్రి ప్రజాహిత పాలన : పరిటాల శ్రీరామ్..**

**ధర్మవరం మేజర్ న్యూస్:** వైసిపి నిర్లక్ష్యానికి బలైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ మళ్లీ జీవం పోస్తున్నామని పదవుల కోసం కాకుండా ప్రజా సేవ కోసమే కూటమి ప్రభుత్వం పాదయాత్ర ద్వారా ప్రజలకు చేరువవుతున్నామని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఒక సంవత్సరం పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం ధర్మవరం పట్టణంలో ప్రజల మధ్య పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ జనసేన నాయకులు మధుసూదన్ రెడ్డితో కలిసి పట్టణంలో పాదయాత్ర చేపట్టారు. శుక్రవారం ఉదయం శివనగర్ లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్రలో ముఖ్య అతిథులుగా టీడీపీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఇతర ఎన్డీఏ కూటమి నేతలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. . 6 వార్డుల్లోని ప్రజల గడప గడపకూ వెళ్లిన మంత్రి సత్య కుమార్ యాదవ్ శివనగర్, సంజయ్ నగర్, గాంధీనగర్, ఇందిరానగర్, పిఆర్టి వీధిలలో ప్రజల సమస్యలు నేరుగా విన్నారు. పెండింగ్ సమస్యలపై తక్షణమే సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... కూటమి ప ప్రభుత్వం వచ్చాక ప్రజల జీవితాల్లో మార్పు ప్రారంభమైందన్నారు. ధర్మవరం పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడంలో నిరంతర కృషి చేస్తాననీ మంత్రి అన్నారు.

ప్రజల ఇంటి వద్దకే పాలనను తీసుకెళ్లిన ఈ పాదయాత్ర ఆదర్శప్రాయంగా నిలుస్తుంది అని అన్నారు. చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కూటమిగా పనిచేసే మన లక్ష్యం ఒక్కటే ప్రజలకు మేలు చేయడమే. మంత్రి చేసిన ఈ పాదయాత్ర ద్వారా ప్రజల మనస్సుల్లో మళ్లీ విశ్వాసం నాటబడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, టిడిపి నాయకులు సందా రాఘవ, కొత్తపేట ఆది, బిజెపి అధ్యక్షులు చంద్ర, మండలాల అధ్యక్షులు చంద్ర, రాము, భాస్కర, ఓబులేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు సుధాకర్, మహేష్ చౌదరి, నరేంద్ర, ఫణి కుమార్, పలపు రవి, పళ్లపూ శివశంకర్ జింకల రాజన్న, బొట్టు కృష్ణ, జనసేన నాయకులు రాజారెడ్డి, శ్యామ్, ఎన్డీఏ కూటమి మహిళా నాయకురాలు, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని శ్రీనివాసపురంలో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో పర్యటిస్తూ ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమమే అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళ్తున్నారని ప్రజల వివరించారు. ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొకటిగా నెరవేరుస్తూ సుపరిపాలలో తొలి అడుగుగా ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కల్తీ కల్లు, నాటు సారాను పూర్తిగా నిర్మూలించండి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాటు సారా కల్తీ కల్లును నిర్మూలించాలని అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగముద్దయ్య తెలిపారు. జిల్లా సమీక్ష సమావేశం శుక్రవారం అనంత పురం జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగముద్దయ్య అసిస్టెంట్ కమిషనర్ చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా లోని ఎక్సైజ్ అధికారుల సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నాటు సారాను అరికట్టడం కోసం ప్రభుత్వం ప్రకటించిన నవోదయమ్ 2.0 కార్యక్రమం అమలు గురించి , జిల్లా లోని మద్యం షాపులు , బార్ల లైసెన్స్ దారులు అమలు చేయ వలసిన విధి విధానాల గురించి విస్తృతంగా అధికారులతో చర్చించారు. అదే విధంగా జిల్లా లో కల్తీ మద్యం కల్తీ కల్లు లేకుండా, కల్తీ మద్యం తయారీ , అమ్మకం దారులపై పాత ముద్దాయిలపై గట్టి నిఘా ఉంచాలని, అదేవిధంగా పెండింగ్ కేసులలోని ఇన్వెస్టిగేషన్ సత్వరమే పూర్తి చేసి ఛార్జ్ షీట్ తొందరగా వేయాలని కార్యాచరణలో తెలియజేశారు. ఈ సమావేశంలో పుట్టపర్తి డిపి ఈవో గోవింద నాయక్, ఏ ఈ యస్ లు శ్రీ నరసింహులు, శ్రీరామ్ తో పాటు 8 మంది ఎస్ హెచ్ ఓ లు, చెక్ పోస్ట్ , బీఎంపిపిల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్తపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



కదిరిటౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని 10వ వార్డులో అంగన్వాడి కార్యకర్తపై రాజేశ్వరి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత కు పియన్ఎస్ జిల్లా కార్యదర్శి సుగుణమ్మ, మహిళలు ఫిర్యాదు చేశారు. సుగుణమ్మ మాట్లాడుతూ సదరు 10వ వార్డు అంగన్వాడి కార్యకర్త రాజేశ్వరి సెంటర్ పరిధిలోని గర్భవతు లందరిని తిప్పుకుంటూ.. వాళ్లకు ప్రభుత్వం నుండి ఇస్తున్న సరుకులు ఇవ్వకుండా, వారి బంధువులకు, తన పరిచయస్థుల కు, తనతో సన్నిహితంగా వున్న వారికి మాత్రమే పంపిణీ చేస్తోందని ఆరోపించారు. అంతే కాకుండా మరి కొందరికి సరుకులు డబ్బు లకు విక్రయిస్తుందని ఆ ఫిర్యాదుల పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి వస్తున్న గర్భవతులకు, బాలింతలకు, ఇతరులకు వస్తున్న కోడి గుడ్లను, పప్పుల పిండి, చిక్కీలు, పాలు, రాగి పిండి, అటుకులు, బియ్యం, బేడలు, నూనె తదితర నిత్యవసర వస్తువులు అందించాలని, సదరు కార్యకర్తపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లో కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసమ్మ, లక్ష్మీ నరసమ్మ, ప్రసన్న, మంజుల పాల్గొన్నారు.

# పంచాయితీ అభివృద్ధి సూచిక వర్షన్ 2.0పై శిక్షణ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : పంచాయితీరాజ్ అభివృద్ధి సూచిక వర్షన్ 2.0పై శిక్షణా కార్యక్రమాన్ని అనంతపురము రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో వెంకటనాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుజ్జల వరలక్ష్మి, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు హాజరయ్యారు. ఈ శిక్షణా తరగతుల్లో ఇన్‌చార్జ్ ఎంపీడీవో వెంకటనాయుడు మాట్లాడుతూ 2023-24 సంవత్సరంలో గ్రామ పంచాయితీల్లో అభివృద్ధి, వివిధ శాఖల పరిధిలోని జరిగిన సంక్షేమ పథకాలను నమోదు చేయాలని సూచించారు. అదే విధంగా 2025-26 గ్రామ పంచాయితీల్లో యాక్షన్ ప్లాన్‌పై అధికారులుతో చర్చించి అవగాహన కల్పించారు.

# తప్పులు లేని ఓటర్ల జాబితా నమోదు కోసమే శిక్షణ తరగతులు

## -ఆర్డీవో కేశవ నాయుడు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : తప్పులు లేని ఓటర్ల రూపొందించడమే లక్ష్యంగా బిఎల్వోలకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో కేశవ నాయుడు పేర్కొన్నారు. ఓటరు నమోదుపై అనంతపురము అర్బన్ నియోజకవర్గ బిఎల్వోలకు నగరంలోని సీపీవో సమావేశ కార్యాలయ భవనంలో శిక్షణా తరగతులు శుక్రవారం నాల్గోవ రోజు కొనసాగాయి. ఈ తరగతులకు ముఖ్య అతిథిగా ఆర్డీవో కేశవ నాయుడు మాట్లాడుతూ బిఎల్వోలు ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్ డా.కిరణ్ కుమర్ బిఎల్వోలకు ఫారం-06లో ఓటరు నమోదు, ఫారం -7 లో ఓటర్ల తొలగింపు, ఫారం-8లో ఓటరు జాబితాలో సవరణలపై ఎలా చేపట్టాలి అనేఅంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. శిక్షణా తరగతులను అర్బన్ తహశీల్దార్ హరికుమర్ పర్యవేక్షించారు.



# జేఎల్ఎం గ్రేడ్-2ల సమస్యలను సత్వరమే పరిష్కరించండి

## - గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ విన్నపం

## -శుక్రవారం గుత్తి డివిజనల్ ఇంజనీర్ పద్మనాభ పిళ్లై వారికి వినతి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్‌లి డివిజనల్ కార్యదర్శి మాట్లాడుతూ చాలా కాలంగా విద్యుత్ సంస్థలో జేఎల్ఎం గ్రేడ్-2లి లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కొరకు అనేక సార్లు విద్యుత్ యాజమాన్యం దృష్టికి , ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ఎలాంటి ఫలితం లేదన్నారు. విద్యుత్ యాజమాన్యం తమకు నచ్చిన యూనియన్లతో చర్చిస్తున్నామని చెప్పి తూతు మంత్రంగా సమావేశాలు నిర్వహించి మభ్యపెడుతున్నారే తప్ప ఏ సమస్యకూ పరిష్కారం చూపడం లేదన్నారు. విద్యుత్ యాజమాన్యం ఉద్యోగ సంఘాలకు తక్షణమే ఎన్నికలను నిర్వహించి గుర్తింపు కలిగిన సంఘంతో చర్చించాలని అప్పుడే సమస్యలు పరిష్కారం కాబడతాయని వారన్నారు. విద్యుత్ సంస్థలోని పాత ఉద్యోగులు చేస్తున్న పని , జేఎల్ఎం గ్రేడ్-2లు చేస్తున్న పని ఒకటే అయినప్పుడు పాత,కొత్త ఉద్యోగుల మధ్య రెండు రకాల సర్వీస్ రూల్స్ అమలు చేయడం చట్ట విరుద్ధమన్నారు. జేఎల్ఎం గ్రేడ్-2లకు మాత్రమే నూతన సర్వీస్ రూల్స్ అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 మరియు 16 (సమానత్వ నిబంధనలు) ఉల్లంఘనకు దారితీస్తుంది. అందరికీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రేడ్ -2 లకు నూతన



సర్వీస్ రూల్స్ ప్రవేశపెట్టడం ద్వారా విద్యుత్ యాజమాన్యం వివక్షాపూరిత విధానాలను అనుసరిస్తోందన్నారు. ఈ నూతన సర్వీస్ రూల్స్ రద్దు చేసి, పాత సర్వీస్ రూల్స్ ప్రకారం, ప్రమోషన్లు ఇతర హక్కులు కల్పించాలన్నారు. ఎనర్జీ అసిస్టెంట్లు న్యూ సర్వీస్ రూల్స్ మూలంగా తమ విలువైన జీవితాలను, భవిష్యత్తును కోల్పోతున్నారు. కనుక విద్యుత్ యాజమాన్యం మరియు ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. జేఎల్ఎం గ్రేడ్2 లకు మెడికల్, కన్వేయన్స్ , సిటీ, సైకిల్ అలవెన్సులు ప్రొబేషన్ డిక్లరేషన్ సమయం నుంచి బకాయిలు తో సహా కలిపి ఇవ్వాలి. నిర్దిష్టమైన జాబ్ చార్ట్ జేఎల్ఎం గ్రేడ్2 లకు అమలు చేయాలన్నారు

# అనంతలో ఆగని వడ్డీ వ్యాపారుల అరాచకం

## - పాతూరు బాబ్జాన్ ఘటన మరిచిపోక ముందే మరో వడ్డీ వ్యాపారి దాష్టీకం

## - చచ్చినా, పర్లేదు తన అప్పు తీర్చాలని కర్కశం

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని ఐలమ్మ కాలనీలో దారుణం చోటు చేసుకుంది.. వడ్డీ వ్యాపారి వల, లో చిక్కి ఒక నిండు ప్రాణంబలైపోయే పరిస్థితికి వచ్చింది. అతడి కుటుంబం రోడ్డున పడింది. వివరాల్లోకి వెళ్తే,, ఐలమ్మ కాలనీలో నివాసముండే మహబూబ్బాషా దంపతులు రామాంజనేయులు వద్ద లక్ష రూపాయల వడ్డీకి తీసుకున్నారు .వడ్డీ 10 రూపాయలు కావడంతో మూడు నెలలు వడ్డీని సక్రమంగా కట్టారు.. తర్వాత వడ్డీ కట్టలేక అసలు ఇవ్వడానికి రామాంజి వద్దకు వెళ్తే ,రామాంజి ససిమిరా, ఒప్పుకోలేదు .తన అప్పుతో పాటు వడ్డీ ,కూడా తీర్చాలని డిమాండ్ చేశారు. డబ్బు ఇచ్చేంతవరకు వెళ్ళనని ఇంట్లో తిష్ట వేశాడు. తన ఇల్లు అమ్మాలని డిమాండ్ చేయడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన మహబూబ్ భాషా, దంపతులు రామాంజి కాళ్లపై, పడి అప్పు తీరుస్తామని వడ్డీ కట్టలేమని మొరపెట్టుకున్నారు .ఎంత చెప్పినప్పటికీ వినకపోగా ,చచ్చినా పర్లేదని తన అప్పు, వడ్డీ, తీర్చాలని, డిమాండ్ చేశారు. మహబూబ్ బాషా, రామంజి,ఒత్తిడిని, తట్టుకోలేక, పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ,పాల్పడ్డాడు . పక్కనే ఉన్న మహబూబ్ బాష, భార్య అనంతపురం ఆసుపత్రికి అంబులెన్స్ లో తీసుకురాగా, మహబూబ్బాషా కోన ఊపిరితో ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఏర్పడింది. అవుట్ పోస్ట్ పోలీసులు వీరు వద్ద ఫిర్యాదు తీసుకుని సంబంధిత పోలీస్ స్టేషన్కు సమాచారాన్ని అందించారు. తాము వడ్డీలు కట్టలేమని తమకు ఆత్మహత్య శరణమని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనంతపురంలో వడ్డీ వ్యాపారుల ఆగడాలు రోజురోజుకీ ఎక్కువ



అవుతున్నాయి. ప్రతిరోజు ఏదో ఒక స్టేషన్లో డబ్బులు కట్టలేమని తమకు న్యాయం చేయాలని బాధితులు, పోలీస్ స్టేషన్ల మెట్లు ఎక్కుతున్న పరిస్థితి. జిల్లా ఎస్పీ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అన్ని పోలీస్ స్టేషన్లలో వడ్డీ వ్యాపారులపై పూర్తి విచారణ చేస్తే ,వడ్డీ వ్యాపారుల ఆగడాలు బయటకు వచ్చే అవకాశం ఉంది ,ప్రతిరోజు వడ్డీ వ్యాపారులు, ఏదో ఒక మూల బాధితులను ఇబ్బందులు పెడుతున్నారు. చేసేదేం లేక వడ్డీలు కట్టలేక ఊర్లు విడిచి వెళ్తున్నారు, కొంతమంది అప్పు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొంతమంది , ఏం చేయాలో తెలియని పరిస్థితులలో ఇల్లు వాకిలి అన్ని అమ్మి అప్పు కట్టే పరిస్థితి,,, అత్యవసర పరిస్థితులలో ఏం చేయాలో తెలియని పరిస్థితులలో ఎక్కువ వడ్డీకి అప్పు తీసుకుని ,ఇబ్బంది పడుతూ ఉన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై అవగాహన..

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై పోలీసులు వాహనచోదకులకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీ చేపట్టి హెల్మెట్ ధరింపు ఆవశ్యకత పై చైతన్యం చేయడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనల అమలుపై దృష్టి సారించారు. ఓవర్ లోడింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవ్ , సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని... రోడ్డు సేఫ్టీ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ వాహనాలు తనిఖీలు చేపట్టారు.



# కళాకారులకు కందుకూరి విశిష్ట పురస్కారాల ప్రదానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగర శివారులోని జిల్లా బిజెపి కార్యాలయంలో గురు పౌర్ణమి వేడుకలను పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత వ్యాస మహర్షి చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లాలోని రంగస్థలం,పౌరాణిక రంగంలో నిష్ణాతులైన కళాకారులను, రాష్ట్ర ప్రభుత్వం నుంచి 2025 సంవత్సరంలో కందుకూరి విశిష్ట పురస్కారములు అందుకున్న కళాకారులకు మెమెంటోలు అందజేసి శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు ఓలేటి రత్నమయ్య , చిరంజీవి రెడ్డి, దుద్దుకుంట వెంకటేశ్వర రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి ,వాల్మీకి కులాయప్ప , లలిత కళాపరిషత్ సెక్రెటరీ,అడ్వకేట్ గాజుల పద్మజ, పార్టీ మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వచ్చే నాలుగేళ్లలో ఇంకా అభివృద్ధి చూస్తారు

**- కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు**
**- పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని 19వ డివిజన్ ఇందిరా నగర్ లో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీటిని అక్కడే ఉన్న సచివాలయ సిబ్బందికి తెలియజేసి పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తొలి ఏడాది పాలన పై అంతటా హర్షం వ్యక్తమవుతోందన్నారు. అలాగే సమస్యలను తెలుసుకునేందుకు తమకు ఇది మంచి అవకాశంగా భావిస్తున్నామన్నారు. గత ఐదేళ్ల విధ్వంసం తర్వాత రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణం వేగం పుంజుకుందన్నారు. 2029లోపు అమరావతి పూర్తవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం పై ప్రత్యేకంగా దృష్టి సారించారని.. ఆ ప్రాజెక్టు మరో రెండేళ్లలో పూర్తి చేస్తారన్నారు. నాలుగేళ్లలో ప్రజలు మరింత అభివృద్ధి చూస్తారని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కామతం కాటమయ్య, పట్టణాధ్యక్షులు పరిసే సుధాకర్, సందా రాఘవ, కొత్తపేట ఆది, శ్రీశైలం పురుషోత్తం గౌడ్, ఈశ్వరయ్య, జింకల రాజన్న, బొట్టు కిష్ట, తదితరులు పాల్గొన్నారు.

# ముదిగుబ్బ హత్య కేసును ఛేదించిన పోలీసులు

**- డిఎస్పి హేమంత్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ శివారులోని బైపాస్ రోడ్డు ప్రక్కన అటవీ ప్రాంతంలో జరిగిన వ్యక్తి హత్యకేసులో ముద్దాయిలు అరెస్టు చేయడం జరిగిందని డిఎస్పి హేమంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం డిఎస్పి కార్యాలయంలో విలేకరులతో పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు ఓ వ్యక్తిని హత్య చేసి తల మొండెం వేరు చేసిన కేసులో, ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ముదిగుబ్బ అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్లో సిఐ శివ రాముడుతో కలిసి హత్య కేసు వివరాలనుతెలిపారు. ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ పర్యవేక్షణలో ముదిగుబ్బ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, శివరాముడు కేసు ధర్యాప్తు చేసి, చనిపోయిన వ్యక్తి విశ్వనాథ్ ఫోన్ కాల్ డాటా ఆధారంగా అనుమానితులను గుర్తించి, వారి ఆచూకీ కోసం వెతుకుతుండగా పదవ తేదీన సాయంత్రం ముద్దాయిలు 5 మందిని ముదిగుబ్బ మండలం, రాళ్ళ-అనంతపురము క్రాస్ వద్ద, జాతీయ రహదారిపై అరెస్టు చేసి, వారి నుండి మూడు వేట కొడవళ్ళు, ఒక ఆటో, మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని, రిమాండ్ మిత్తం కోర్టుకు పంపడం జరిగిందన్నారు. ఈ కేసులో చనిపోయిన విశ్వనాథ్ కు ఇప్పటికి సుమారు 20 సం.ల క్రితం ఓడి చెరువు మండలం, గాజుకుంటపల్లి గ్రామానికి చెందిన బెట్టకుండ వెంకటరమణ పెద్దకూతురు శ్యామలతో వివాహం కాగా, తన మరదలుతో వివాహేతర సంబంధం పెట్టుకోవడమే కాకుండా తన అత్త పేరిట ఓడి చెరువు మండలం, గాజుకుంటపల్లి గ్రామం వద్ద వున్న విలువైన భూములు అమ్ముకుని తన మామ అయిన వెంకటరమణ కు అవమానం చేయడమే కాకుండా వారి విలువైన భూములు కూడా అమ్ముకోవడం భరించలేని వెంకటరమణ తన స్నేహితుడు అయిన ఒకటవ ముద్దాయి కమతం కాటమయ్యకు 4లక్షలకు సుఫారీ ఇచ్చి తన అల్లుడిని చంపమని చెప్పగా ఇందుకు మధ్యవర్తిగా 5వ ముద్దాయి మంకముతక శంకర వ్యవహరించాడని తెలిపారు. అందులో భాగంగా కాటమయ్య గత 4నెలల నుండి విశ్వనాథ్ తో పరిచయం పెంచుకుని చనువుగా ఉంటూ, విశ్వనాథ్ కు రూ.50,000లు అవసరం ఉన్నందున అతనికి ఆ డబ్బు తాను సమకూరుస్తాననీ, ముదిగుబ్బకు రమ్మని చెప్పి, కాటమయ్య బత్తలపల్లి కి చెందిన ఇద్దరు ఆటో డ్రైవర్లు కమతం రామక్రిష్ణ మరియు సాకే మధుబాబు లను మాట్లాడుకుని వీరు ముగ్గురూ కలిసి జులై 1వ తేదీ విశ్వనాథ్ ను పథకం ప్రకారం మద్యం సేవించడానికి అని నమ్మించి పిలుచుకుని పోయి కొడవళ్ళతో నరికి చంపి, తల మొండెం వేరు చేసి పడేసి పారిపోయినారని తెలిపారు. ఈ కేసును ఛేదించిన ముదిగుబ్బ ఎస్సైను, సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**- ధర్మవరం ఎమ్మార్వో సురేష్ బాబు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులో పర్యటనలో భాగంగా వచ్చినప్పుడు నలుగురు విద్యార్థులు తమకు సైకిళ్ళు కావాలన్న అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధర్మవరం ఎమ్మార్వో సురేష్ బాబు కొత్తచెరువు వెళ్లి, ఆ విద్యార్థుల యొక్క కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన మేరకు తమకు నాలుగు సైకిళ్ళను (విలువ రూ. 30,000) ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

### మూడు మండలాల

## మహాసభను జయప్రదం చేయండి

**-సిపిఐ మండల కార్యదర్శి రవీంద్ర**

**రాప్తాడు మేజర్ న్యూస్** :ఈనెల 27 ,28 తేదీన రూరల్ మండలం కందుకూరు గ్రామంలో నిర్వహించే మూడు మండలాల మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి రవీంద్ర అన్నారు .శుక్రవారం మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామంలో సిపిఐ నాయకులు ఆదెప్ప అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రవీంద్ర పాల్గొని మాట్లాడుతూ అనంతపురం రూరల్ ,రాప్తాడు, ఆత్మకూరు మూడు మండలాలకుకందుకూరు గ్రామంలో మహాసభ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజరవుతారని తెలిపారు. రాబోయే కాలంలో పార్టీ భవిష్యత్ కార్యక్రమాలు నిర్వహించుకుని ఏ విధంగా ఉద్యమాలు చేపట్టాలో నిర్ణయించుకునేందుకు అవకాశం ఉందన్నారు అందువలన ప్రతి ఒక్క సిపిఐ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ మహాసభను జయప్రదం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




## ప్రపంచ జనాభా దినోత్సవం



**రొద్దం, మేజర్ న్యూస్ :** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సోమశేఖర్ ఆధ్వర్య ంలో శుక్రవారం వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆరోగ్యకరమైన శారీరక అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. ప్రతి రోజు 30నిమిషాల పాటు యోగ చేయాలన్నారు. వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఏ చిన్న ఆరోగ్యానికి సంబంధించిన అనుమానం వచ్చిన డాక్టర్ ను సంప్రదించి తగిన సలహాలు, సూచనలు తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రపు నూతన కమిటీ హెల్త్ ఆఫీసర్ గా హెచ్ శశికళ బాధ్యతలు స్వీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముష్టురు నరసింహారెడ్డి వర్ధంతి

**కుటుంబ సభ్యుల నివాళులు, అన్నవితరణ కార్యక్రమం**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** ముష్టురు నరసింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా, నరసింహారెడ్డి ఘాటు వద్ద కుటుంబ సభ్యులు పూలమాలలతో అలంకరించి, వారి పట్ల తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఆయన ఘాటు వద్ద నివాళులు అర్పించారు. అనంతరం గోట్లూరు గ్రామంలో గల అనాథాశ్రమంలో అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నరసింహారెడ్డి స్మారకార్థం ఈ సేవా కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమంలో ఓబిరెడ్డి, రేణుక నరసింహారెడ్డి, ఈశ్వరయ్య, దేవ రామ్మోహన్ రెడ్డి ,సాకే లింగా పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సుపరిపాలనలో తొలిఅడుగు



**ధర్మవరం మేజర్ న్యూస్:** సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం మండలంలో టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఉత్సహంగా కొనసాగుతోంది. మండలంలోని రేగాటిపల్లి గ్రామంలో శుక్రవారం పరిటాల శ్రీరామ్ ఆదేశాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెల్లి ఏడాది పాలనలో చేపట్టిన కార్యక్రమాలను వివరిం చారు.రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృ షిచేస్తున్నార న్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒకదానికొకటి నెరవేర్చుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రేగాటిపల్లి గ్రామ కమిటి అద్యక్షుడుఅప్పిరెడ్డిగారి నాగిరెడ్డి, అప్పిరెడ్డిగారి కొండారెడ్డి, బూత్ కన్వీనర్ మితి గొల్ల వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు



**రొద్దం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని రొద్దం టీమ్ పరిశీలకులు పుల్లప్ప చౌదరి తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెల్లి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకా లు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ గుత్తా రమేష్, కో కన్వీనర్ పెడవెల్లి రమేష్, మాజీ ఎంపీటీసీలు చెన్నకేశవులు, చంద్రశేఖర్, ఎస్ అక్బర్, బలిజ నాగేంద్ర, చల్లా నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ భూములను పరిరక్షించాలని మంత్రికి వినతి



**తాడిమర్రి, మేజర్ న్యూస్** రాష్ట్రంలోని దేవాలయాలకు చెందిన భూములు అన్యా క్రాంతం కాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి ధర్మవరం నియోజకవర్గ కన్వీనర్ గంగలకుంట గోపాల్ రెడ్డి, విశ్వ హిందు పరిషత్ నాయకులు డా..వివేక్ , చేనేత సంఘం నాయకులు గిర్రాజు రవి శుక్రవారం వైద్య విద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దేవాలయ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని, దీనివల్ల దేవాలయాలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని వినతిపత్రంలో వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి సత్య కుమార్ యాదవ్ దేవాలయ భూముల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఈ విషయంపై తక్షణమే అధికారులతో చర్చించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారన్నారు .

## ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు . శు క్రవారం శ్రీ సత్య సాయి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ ఫిరోజ్ బేగం, డి సి హెచ్ ఎస్ మధుసూదన్ ,జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫిరోజా బేగం మాట్లాడుతూ తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించడం వలన, తల్లి బిడ్డలు మానసికంగా శారీరకంగా ,ఆరోగ్యకరంగా ఉంటారని, ఆరోగ్య సూత్రములు పాటించి ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు.ఈ సందర్భంగా గణేష్ కూడలిలో వైద్య శాఖ సిబ్బంది విద్యార్థులచే మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, డిప్యూటీ డెమో ఆఫీసర్ బాబా ఫక్రుద్దీన్, డాక్టర్ నాగ దుర్గాదేవి, సిహెచ్ఓ శివరాం, హెల్త్ ఎడ్యుకేటర్స్, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒడిసలమ్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర పట్టణంలో శ్రీ ఒడిసలమ్మ గ్రామ దేవతకు ఆషాడ మాసం శు క్రవారం కావడంతో అమ్మవారికి ప్రత్యేకంగా కరివేపాకు కొత్తిమీర ఆకులతో అలంకరించి అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ అలంకరణతో వడిసలమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణ రూపంతో కనిపిస్తుండడంతో అమ్మవారి దర్శనానికై భక్తాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శన భాగ్యం కలిగించుకున్నారు.

## గర్భవతులకు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు



లేపాక్షి, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతివారం మండల వ్యాప్తంగా ఉన్న గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతోంది. పరీక్షల్లో పాల్గొన్న గర్భవతులకు, సహాయకులకు రామామణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ తల్లి పేరిట ఉచితంగా అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతోంది. శుక్రవారం దాదాపు 66 మంది గర్భవతుల కు భోజన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తన తల్లి పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేసి గర్భవతులకు భోజనం వసతిని కల్పించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులతో పాటు వైద్య సిబ్బంది, గర్భిణీలు, చైర్మన్ మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవంపై పుట్టపర్తిలో ర్యాలీ..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి గణేష్ కూడలి వరకు విద్యార్థులతో కలిసి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది ర్యాలీగా వచ్చారు. అక్కడ విద్యార్థులతో కలిసి మనవహారం నిర్మించారు. ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగం, డి సి హెచ్ ఎస్ మధుసూదన్ జండా ఊపి ప్రారంభించారు. తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించడం వల్ల తల్లి బిడ్డలు శారీరకంగా మానసికంగా ఆరోగ్యవంతులై ఉంటారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి సునీల్, డిప్యూటీ డెమో బాబా ఫక్రుద్దీన్, డాక్టర్ నాగ దుర్గాదేవి, సిహెచ్ఓ శివరాం, హెల్త్ ఎడ్యుకేటర్లు, సూపర్వైజర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్ యాదవ్ పాదయాత్రకు సంఘీభావం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తలపెట్టిన పాదయాత్ర కు శుక్రవారం మండల బిజెపి అధ్యక్షులు వీరాంజి, నాయకులు తరలి వెళ్లి సంఘీభావం తెలిపారు. ధర్మవరం పట్టణంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ చేపట్టిన పాదయాత్ర లో రాము సైతం పాల్గొనడం జరిగిందన్నారు. సమస్యలపై మంత్రి చేపడుతున్న పాదయాత్రకు మద్దతు ఇచ్చినట్టు వీరాంజి చెప్పారు. వీరాంజి తో పాటు నాయకులు మేకల వెంకటరమణ, ఆకుతోటపల్లి కిష్టప్ప, సురేష్, వేమ నారాయణ, చలపతి తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

### – డీఎంఅండ్ హెచ్ఓ ఫైరోజా బేగం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలో ముందస్తు చర్యగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సంబంధిత సిబ్బంది చర్యలు చేపట్టాలని డి ఎం అండ్ హెచ్ఓ ఫై రోజా బేగం స్థానిక ఆసుపత్రి నందు సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ లు భాగంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రస్తుత పీ,హెచ్ సి,సెంటర్ శిథిలావస్థకు చేరుకుని, అందువల్ల సరైన సౌకర్యాలు కల్పించడం ఇబ్బందిగా ఉందని చెప్పారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇటీవల ఆసుపత్రిని సందర్శించి నూతన భవన నిర్మాణాన్ని చేపట్టడానికి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు ఆమె తెలిపారు. ప్రధానంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది, ప్రజలు కూడా అవి జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాల్లో జరిగే జాతర్లలో ఆహార విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. తినుబండార విషయంలో ప్రజలు ఎక్కువ నిలువ ఉన్న పదార్థాలు తినడం వల్ల అనారోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. శిథిలావస్థకు చేరిన ఆస్పత్రి భవనాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు భాను ప్రకాష్ నాయక్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కేంద్ర సహాయ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శరత్ కుమార్ రెడ్డి



కదిరి, మేజర్ న్యూస్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి రావడం జరిగింది. అందులో భాగంగానే కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కు బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శరత్ కుమార్ రెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర సహాయ మంత్రి జన్మదిన శుభాకాంక్షలు జరుపుకోవాలని, మరింత ప్రజాసేవ చేయాలని, వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెండుగా ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, బిజెపి నాయకులు సామంచి శ్రీనివాస్, కోలా ఆనంద్, నాగోత హరికృష్ణ ఉన్నారు.

## తడి,పొడి చెత్తలను వేరుగా వేయాలి

### –గ్రామస్తులకు ఎంపీడీవో పోలప్ప సూచన



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలం లోని ఏ బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ లో శుక్రవారం ఎంపీడీవో పోలప్ప పర్యటించారు. అందులో భాగంగా శానిటేషన్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ ప్రజలకు రోడ్లపై చెత్త వేయకూడదని, మీ గ్రామానికి గ్రీన్ అంబాసిడర్ తీసుకొచ్చే బండిలో వేయాలని, ఇళ్లలోనే తడి పొడి చెత్తలను వేరు చేసి వేయాలని సూచించారు. ఏ వి ఆర్ ఎస్ నుంచి ప్రభుత్వం మీ గ్రామ పరిశుభ్రత పై మీకు కాల్ చేసి అడగవచ్చని, ఆ సమయంలో ఒకటి బటన్ ప్రెస్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఇంటింటా ప్రచారం



కదిరి టౌన్, మేజర్ న్యూస్: కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు పట్టణంలోని 20 వార్డు నందు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించినట్లు టిడిపి మాజీ కౌన్సిలర్, క్లస్టర్ ఇంచార్జ్ సాలంకి హనుమంతరావు తెలిపారు. వార్డు పరిధిలో పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. సందర్భంగా నే ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కదిరి పట్టణ అభివృద్ధి చేస్తున్న కృషిని వివరించారు. ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేస్తే ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 96వ కన్వీనర్ కార్తీక్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి నాయకుడు పార్థసారథి జన్మదిన వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ నాయకులు బీజేపీ తిరుపతి జిల్లా ఇంచార్జ్ పిడి పార్థసారథి జన్మదినం సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు పిడి పార్థసారథి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు రాబోవు రోజుల్లో ఉన్నతమైన పదవులు అలంకరించాలని ఆ భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. అనంతరం సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం కార్యక్రమం అలాగే కేక్ కట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు వి శంకర్, లేపాక్షి మాజీ మండల కే ఎల్ బద్రి, బజరంగ్ దళ్ నవీన్ కుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి సునీల్, శ్రీనివాసులు, మాజీ ఉపాధ్యక్షుడు శేఖర్, యువమోర్చా జిల్లా నాయకులు ఉదయ్, సడ్లపల్లి కిష్టప్ప, వెంకటరామి రెడ్డి, లక్ష్మి నారాయణ మిల్లు నాగరాజు అన్న మూర్తి, రమేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లమాడ సింగల్ విండో డైరెక్టర్ నియామకం





నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడుగా చంద్రాయునిపల్లి కి చెందిన గడ్డం రమణారెడ్డి, డైరెక్టర్లుగా దొన్నికోట గ్రామానికి చెందిన ఎనుముల చిన్నగంగుల ప్ప నాయుడు, పేమనకుంటపల్లి తాండ కు చెందిన బనావత్ నాయక్ లను తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగానే నామినేటెడ్ పదవుల ఎంపికలో భాగంగా వీరిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అయితే తెలుగుదేశం పార్టీ అధిష్టానం పార్టీ పని చేసిన వారిని గుర్తించి పదవులకు ఎంపిక చేయడం ఎంతో గర్వకారణంగా ఉందని నాయకులు తెలిపారు. భవిష్యత్తులో రైతులకు వ్యవసాయ రుణాలు, ఇతర సమస్య లపై దగ్గరుండి పరిష్కరించడం జరుగుతుంద న్నారు. తమపై ఎంతో నమ్మకంతో ఈ పదవులకు ఎంపిక చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. వీరి ఎంపిక పట్ల తెలుగుదేశం నాయకులు, శ్రేయోభిలాషులు , కుటుంబ సభ్యులు, అభిమానులు అభినందనలు తెలియజేశారు. శుక్రవారం స్థానిక సొసైటీ కార్యాల యం లోకి వెళ్లి సంబంధిత అధికారులతో పదవుల నియామక పత్రాల ను అందజేసినట్లు తెలిపారు. ప్రమాణ స్వీకారానికి సంబంధించిన విషయాలను వెల్లడించినట్లు వారు తెలిపారు.

# సంక్షేమ పథకాలు.. దేశానికే ఆదర్శం : మంత్రి సవిత

**పరిగి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశానికి ఒక రోల్ మాడల్‌గా చేసేందుకు సీఎం చంద్రబాబు ఒక విజన్‌తో పని చేస్తున్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలోనూ అమలు కావడం లేదు అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు.పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం కోడిగేనహల్లి పంచాయతీ బిందునగర్ నందు ఎస్టేట్ బుల్ డెవలపర్ వారి ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయల నిధులతో 7 గ్రామాలకు తాగునీటి సమస్యను తీర్చాడనికి 7 నూతన వాటర్ ప్లాంట్ నిర్మాణానికి స్థానిక నాయకులు అధికారులతో కలిసి కలసి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత భూమి పూజ చేశారు. అనంతరంధనాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది. విద్యార్థులతో భోజనం బాగుందా ఉపాధ్యాయులు అర్థమయ్యేలా బోధిస్తున్నారా ప్రభుత్వం అందించిన యూనిఫామ్ కిట్స్ బుక్స్ అన్ని మీకు అందాయా అని అడిగి తెలుసుకున్నారు.. మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా పి నరసాపురం గ్రామంలో మంత్రి సవిత పర్యటించి ప్రభుత్వం సంక్షేమం పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు.



ఎన్నికలు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు ఉచిత గ్యాస్ సిలిండర్లు ,పింఛన్ తల్లికి వందనం డబ్బులు పడ్డాయ అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ప్రజా సంక్షేమ అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి వైసిపి పార్టీకి నిద్ర రాలేదని ఏదో రకంగా బురదజల్లే కార్యక్రమాలు చేపడుతున్నారని మెగా డీఎస్సీ పూర్తి చేశామని అదేవిధంగా అన్నా క్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపుతున్నామని, ఉచిత ఇసుక అందజేశామని , ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు .ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలకు బిటి రోడ్లు , సిసి రోడ్లు డ్రైనేజీలు, గోకులం షెడ్ లు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామన్నారు. త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని, అదేవిధంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కూడా కల్పిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి హౌసింగ్ ఇస్తామని త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు కూడా అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మారుతి ప్రసాద్ కన్వీనర్ గోవింద్ రెడ్డి తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి సోమప్ప మహేశ్వర్ బాలాజీ పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు

# ప్రజల పక్షాన నిలబడదాం.. హామీల అమలుపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీద్దాం

- అక్రమలు కేసులు, అరెస్టులకు వైసీపీ కార్యకర్తలెవ్వరు భయపడొద్దు..
–"రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోలో " వైసీపీ జిల్లా పరిశీలకులు నరేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రజల పక్షాన నిలబడదాం...ప్రశ్నిద్దాం.... అక్రమ కేసులు, అరెస్టులకు భయపడొద్దని వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ జిల్లా పరిశీలకులు నరేష్‌కుమర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు.నగరంలోని ఆపిల్ గార్డెన్స్‌లో నిర్వహించిన వైసీపీ అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పోస్టర్లు ఆవిష్కరణ ఆవిష్కరించారు. అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో చంద్రబాబు అవకాశవాది అని, ఇప్పటి వరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారని, ప్రతిసారీ ప్రజలను మోసం చేశారన్నారు. 2014 నుంచి 2019 వరకు ఏ ఒక్క హామీని పూర్తి




స్థాయిలో అమలు చేయలేదని, మహిళలు, రైతులకు రుణమాఫీలు చేయలేదని ధ్వజమెత్తారు. జగన్ సీఎం అయ్యాక నవరత్నాలు పథకాలు తీసుకొచ్చి అమలు చేశారు. అమ్మ ఒడి, రైతు భరోసా పథకాలు దిగ్విజయంగా అమలు చేశారని, వసతిదీవెన, విద్యాదీవెన అందించామన్నారు. జగన్ ఇచ్చిన పథకాల కంటే ఎక్కువ పథకాలు అందిస్తామని ఎన్నికలకు ముందు కూటమి నాయకులు చెప్పారని, ఏడాది గడిచినా ఇచ్చిన సూపర్ సిక్స్ అమలుకు నోచుకోలేదన్నారు. సూపర్‌సిక్స్ పథకాల ద్వారా ఏడాదికి ప్రజలకు రూ.81 వేల కోట్లు అందించాల్సి ఉన్నా ఇంత వరకు ప్రభుత్వం ఇవ్వలేకపోయింన్నారు. వైఎస్ఆర్‌సీపీకి గత ఎన్నికల్లో 11 సీట్లు వచ్చినా 40 శాతం మంది ఓట్లు వేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పని చేస్తామన్నారు. పార్టీలో గతంలో జరిగిన పొరపాట్లు భవిష్యత్‌లో జరగవని, మనకు ద్రోహం చేసిన వారిపై కన్నుపెడుతూనే రానున్న కాలంలో కార్యకర్తలకు న్యాయం చేస్తామన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు.. పార్టీకి, ప్రజలకు మధ్య కార్యకర్తలే వారదని,. ఇది నా మాట కాదు.. జగన్ మాట వైసీపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో పార్టీని పటిష్టం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటి మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయ్‌భాస్కర్‌రెడ్డి, వైసీపీ నేతలు బీసీ రమేష్‌గౌడ్, మహాలక్ష్మి శ్రీనివాస్, మీసాల రంగయ్య వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డ్రైవర్ల, ఓనర్ల సమస్యలపై వినతి పత్రం అందజేత

మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు తమ సమస్యలను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఫోర్ వీలర్స్ డ్రైవర్ అండ్ ఓనర్స్ యూనియన్ లో ఉన్న చాలామంది డ్రైవర్లు ఓనర్లకు సొంత ఇంటి స్థలాలు లేక సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో నివసిస్తూ జీవిస్తున్నారన్నారు. యూనియన్ సభ్యులకు బాడుగలలో వచ్చే అరకొర ఆదాయంతో కుటుంబ పోషణ, ఇంటి అద్దెలు కట్టలేక సతమతమవుతున్నామని అదేవిధంగా . పిల్లల చదువు విషయంలో కూడా ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వారు వివరించారు. కాబట్టి ఆర్థికంగా చితికి పోతున్న మా యూనియన్ సభ్యులకు ఇంటి స్థలాల మంజూరు తో పాటు సొంత ఇంటి కలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వినతి పత్రం ద్వారా వారు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఓనర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# డిఎల్‌డిఓ ఆకస్మిక పర్యటన

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎం అగ్రహారం పంచాయతీ లో చెత్తతో సంపద కేంద్రాన్ని డిఎల్డిఓ వెంకటరత్నం పరిశీలించారు. తడి పొడి చెత్త, వానపాముల వినియోగం. తదితర విషయాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పర్యటించి గ్రీన్ అంబాసిడర్లు ఇంటింటా తిరిగి చెత్త సేకరిస్తున్న విధానం పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రీన్ అంబాసిడర్ లు తమ ఇంటి వద్దకు వచ్చి నప్పుడు చెత్తను అందించాలని ఐ విఆర్ఎస్ కాల్స్ వచ్చినప్పుడు మీ అభిప్రాయాన్ని తెలియజేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అనంతరం గ్రామ సచివాలయంను ఆకస్మిక తనిఖీ చేసి హాజరు పట్టిక రికార్డులను పరిశీలించి ప్రజలకు అందుబాటులో ఉండి రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో



ఎంపీడీవో రఘునాథ్ గుప్త, కార్యదర్శి శారద రెడ్డి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రత్యూష రెడ్డి లతోపాటు గ్రీన్ అంబాసిడర్ లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు తమ కాళ్లపై తామే నిలబడేందుకు కుట్టు శిక్షణ

**- ఉచితంగా శిక్షణతోపాటు కుట్టుమిషన్ అందించి వారిని ఉపాధి మార్గంలో నిలుపుతున్నాం**

**- మంత్రి సత్య కుమార్ యాదవ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** మహిళలు తమ కాలపై రాము నిలబడేందుకే కుట్టు మిషన్ శిక్షణ ఇస్తూ వారికి ఉచితంగా కుట్టు మిషన్ కూడా అందించడం జరుగుతుందని మంత్రి సత్తి కుమార్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్వయం ఉపాధి మరియు మహిళా సాధికారత దిశగా చేపట్టిన కీలక ప్రగతి చర్యలలో భాగంగా, ధర్మవరంలోని శ్రీ శక్తి భవన్‌లో ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఇతర కూటమి పార్టీల నాయకులు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళలకు తమ స్వంత జీవితాన్ని నిర్మించుకునే నైపుణ్యాన్ని ఇచ్చే ప్రయత్నమే శిక్షణ అన్నారు. ఉచితంగా శిక్షణ ఇవ్వడమే కాకుండా, శిక్షణ పూర్తిచేసిన ప్రతి లబ్ధిదారుకు ఉచితంగా కుట్టుమిషన్ అందించడం ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామనిఆయన పేర్కొన్నారు. ఇది కేవలం ఉద్యోగావకాశం కాదు %-% ఇది గౌరవంగా స్వశక్తిగా జీవించే దిశగా వేసిన తొలి అడుగు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బిసి, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ మరియు కాపు (బలిజ) వర్గాల మహిళలకు పూర్తి ఉచితంగా ప్రాథమిక టైలరింగ్ శిక్షణను అందిస్తున్నామన్నా రు. ధర్మవరం నియోజకవర్గంలో మొత్తం 6 శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో ధర్మవరం మునిసిపాలిటీలో 4, ముదిగుబ్బ మండలంలో 2 కేంద్రాలు కొనసాగుతున్నాయనీ వారూ పేర్కొన్నారు. మొత్తం 864 మంది మహిళలు ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా లబ్ధిపొందుతున్నారు. శిక్షణ వ్యవధి 45, 60, 90 రోజులుగా ఎంపిక చేసుకునే వీలుంది. కనీసం 75% బయోమెట్రిక్ హాజరు కలిగి ఉండాల్సిన అవసరం ఉంది. ఈ కేంద్రాలలో శుభ్రమైన విశ్రాంతి గదులు, తాగునీటి సదుపాయం, సరైన వెలితీ మరియు లైటింగ్ వంటి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించబడ్డాయి. అంతేగాక, శిక్షణా కార్యక్రమాన్ని ఫోటో డాక్యుమెంటేషన్, సెషన్ లాగ్‌లు, కేంద్రాల వారీగా పురోగతి ట్రాకింగ్ ద్వారా డిజిటల్‌గా పర్యవేక్షించనున్నారు. శ్రీ సత్యసాయి జిల్లావ్యాప్తంగా చూస్తే, మొత్తం 59 ఉచిత శిక్షణా కేంద్రాలు నడుస్తున్నాయి. ఇప్పటివరకు 17,134 దరఖాస్తులు స్వీకరించబడి, వాటిలో 4,028 దరఖాస్తులు ధ్రువీకరించగా మొత్తం 8,097 మంది మహిళలకు లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదనరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి చర్యలు సరికొత్త సామాజిక న్యాయ శకాన్ని ప్రారంభిస్తున్నాయి. మహిళలు తమ కుటుంబాలకు బలమైన మార్గదర్శకులుగా మారాలన్న సంకల్పంతో ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నానికి మేము పూర్తి మద్దతు ఇస్తున్నాం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ రవి నాయక్, జానకి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఎంపీడీవో సాయి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకే కూటమి ప్రభుత్వం..

**గ్రామాల అభివృద్ధి టిడిపి ప్రభుత్వం తోనే సాధ్యం.**

**.. టిడిపి యువ నాయకుడు వడ్డే సుబ్బు**



**రామగిరి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అమలు చేసింది.మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మరియు ప్రియతమ నేత రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రామగిరి మండల కేంద్రంలో డోర్ టు డోర్ కార్యక్రమాలను నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం తరపున వారికి అందిన సంక్షేమ పథకాలను గూర్చి తెలియపరచి మరియు భవిష్యత్తు లో తెలుగుదేశం పార్టీ తరఫున వారికి అందించే సంక్షేమ పథకాల గురించి చెప్పి మరియు వారికి కావలసినటువంటి అవసరాలను తెలుసుకొని వాటిని నమోదు చేసుకున్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించినటువంటి అవసరాలను ,సమస్యలను పరిటాల సునీతమ్మ దృష్టికి తీసుకు వెళ్లి ఖచ్చితంగా పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకుడు వడ్డే సుబ్బు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆనతి కాలంలోనే గ్రామాలకు రోడ్లు , తాగునీటి సౌకర్యాన్ని కల్పించి గ్రామాల అభివృద్ధికి బాట వేస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. త్వరలో మహిళలందరికీ కూడా ఉచిత ఆర్టీసీ ప్రయాణాన్ని అందించబోతోంది అని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు క్లస్టర్ కో కన్వీనర్ చిత్తరంజన్, యూనిట్ ఇంచార్జ్ శ్రీనివాసులు, 208 బూత్ కన్వీనర్ దాదా పీర్, డీలర్ జనార్ధన్ , కుంటి మాదన్న నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కూపాల్లా సర్వీస్ రోడ్లు

**-దుర్వాసన వస్తున్న పట్టించుకునే వారు లేరా**

రాప్తాడు మేజర్ న్యూస్ :మండల పరిధిలోని రాప్తాడు నుండి అనంతపురం వైపు వెళ్లే జాతీయ రహదారి పక్కన ఉన్న సర్వీస్ రోడ్లు మురికి కూపాలను తలపిస్తున్నాయి జాతీయ రహదారి పక్కన ఉన్న వ్యాపార సముదాయాలు హోటల్లు ,దాబాలు వారు వినియోగిస్తున్న వ్యర్థాలను జాతీయ రహదారి పక్కన ఉన్న సర్వీస్ రోడ్లకు వదులుతున్నారు ఈ మురుగు వ్యర్థాల వల్ల దుర్వాసన వచ్చి జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న వాహన చోదకులు ముక్కు మూసుకుని వెళ్లే పరిస్థితి ఎదురవుతుంది .స్వచ్ఛ సంకల్పంపై పరిసరాల పరిశుభ్రత పై గ్రామీణ ప్రాంత ప్రజలకు అధికారులు, పాలకులు అవగాహన కల్పిస్తున్న హోటల్ ,రెస్టారెంట్ డాబా ,నిర్వాహకులు అవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు నిత్యం ఈ రహదారి గుండా మండల స్థాయి అధికారులు పంచాయతీ అధికారులు ప్రయాణం చేస్తూ ఉన్న చూసి చూడనట్లు వ్యవహరిస్తూ వీటిపై చర్యలు తీసుకోకపోవడంపై స్థానికుల నుంచి విమర్శలు వస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ గ్రామాల గా తీర్చిదిద్దాలని కృషి చేస్తుంటే కొంతమంది అధికారులు అవేవీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు ఈ మురుగు ప్రవాహాల వల్ల ప్రజలు రోగాలునబడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఇలాంటి వ్యాపార సముదాయాల నిర్వహణపై అధికారులు ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు



## పెద్దమ్మ తల్లికి చీరలతో అలంకరణ

**- బుగ్గ వంశస్థులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాలే వీధిలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లికి ఆషాడమాసం సందర్భంగా ఆలయ అర్చకులు వెంకటేష్ శర్మ వివిధ రకాల చీరలతో ప్రత్యేక అలంకరణ గావించారు. అనంతరం విశేష పూజలతో పాటు అర్చనలు నిర్వహించారు. భక్తాదుల పేరిట విశేష పూజలు కూడా నిర్వహించి, అమ్మవారి మహిమలను తెలియజేశారు. ఈ కార్యక్రమం బుగ్గ వంశస్తుల ద్వారా నిర్వహించడం జరిగిందని అర్చకులు తెలిపారు. తదుపరి మహిళలు లలితా సహస్రనామ పారాయణం చేశారు. ఇటువంటి కార్యక్రమాన్ని మా ఆలయంలో ప్రతిసారి నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, భక్తాదులు పాల్గొన్నారు.

## మున్సిపల్ విభాగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చందమూరి నారాయణరెడ్డి ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** వైయస్సార్సీపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అనుబంధ మున్సిపల్ విభాగంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన వైఎస్సార్సీపి పార్టీ నాయకుడు, కౌన్సిలర్ అయిన చందామూరి నారాయణరెడ్డిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. అనంతరం వైయస్సార్సీపీ పార్టీ శ్రేణులు చందమూరి నారాయణరెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

**- ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కేబి నాగార్జున రెడ్డి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్టీసీ డిపో నందు 74వ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ముఖ్య అతిథి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కేబి నాగార్జున రెడ్డి, డిపో కార్యదర్శి జే. ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి వారు ఎంప్లాయిస్ యూనియన్ గొప్పతనాన్ని తెలియజేస్తూ యూనియన్ కార్మికుల శ్రేయస్సుల కోసం చేసిన పోరాటాలను సాధించిన విజయాలను గూర్చి వివరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉద్యోగుల శ్రేయస్సు కోసం యూనియన్ ఎటువంటి ఉద్యమాలకు పిలుపునిచ్చిన ప్రతి ఒక్కరూ సన్నద్ధమై ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రీజినల్ నాయకులు నరసింహులు, బిల్లే ఆదినారాయణ, ఎడిసి మల్లికార్జున, డిపో అధ్యక్షులు తిరుమలేష్, గ్యారేజీ కార్యదర్శి మల్లికార్జున, నాయకులు కుమార్, వలి, నజీర్ సాబ్, సుమోసిన, బాబు, రామకృష్ణ, శంకర్, రిటైర్డ్ అసోసియేషన్ నాయకులు ఈశ్వరయ్య, సూరీడు, మిట్రీ నరసింహులుతో పాటు అధిక సంఖ్యలో ఉద్యోగ సోదర, సోదరీమణులు హాజరై విజయవంతం చేశారు.

## సింగిల్ విండో చైర్మన్‌కు ఎంపీ ఘన సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు అంబికా లక్ష్మీనారాయణ పాలసముద్రం సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికైన బెల్లాల చెరువు గ్రామానికి చెందిన వాల్మీకి సంఘం సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ బెల్లాల చెరువు చంద్ర (జయ చంద్ర) నియమించినందుకు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ స్వగృహంలో శుభాకాంక్షలు తెలిపి ఘనంగా పూల మాలలు, శాలువాలతో సన్మానం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా కమిటీ సభ్యులు దేవరకొండ ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం






**గతంలో కంటే సంక్షేమాన్ని రెట్టింపు అభివృద్ధిని పదింతలుగా చేస్తున్నాం**

**ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**కణేకల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. కనేకల్ మండలం ఎర్రగుంట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి 300 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ఉరవకొండ నియోజకవర్గానికి ఏ విధంగా అయితే ప్రాధాన్యత ఇస్తున్నామో రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి కూడా అదే విధంగా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. తనకు స్థానిక ప్రాధాన్యతలు తెలుసని, కష్టమైనా కూడా మాల్యం బ్రిడ్జిని మంజూరు చేసి పనులు చేస్తున్నామన్నారు. రైతులు బాగుండాలని దాదాపు 35 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి హెచ్.ఎల్.సి కెనాల్ లో నియోజకవర్గం నుంచి పెన్నోబుళం డ్యాం వరకు అత్యవసర పనులను చేస్తున్నామని తెలిపారు. ప్రతి నెల ఖర్చులకు డబ్బులు సర్దుబాటు చేయడం పెద్ద సవాలుగా మారిందన్నారు. గ్రామాల్లో మహిళలు ఎలాగైతే ఖర్చుల కోసం ఇబ్బంది పడుతుంటారో అదేవిధంగా రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు నిధులు సమకూర్చడం కూడా సమస్యగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం దివాలా తీయించినా ముఖ్యమంత్రి చంద్రబాబు చతురత, అనుభవంతో రాష్ట్రం ప్రగతి బాట పట్టిందన్నారు. రాష్ట్ర ఆదాయం పెంచే విధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. పెద్దపెద్ద కంపెనీ ద్వారా పెట్టుబడులు పెట్టించి ఉపాధి కల్పనకు ముఖ్యమంత్రి అనునిత్యం శ్రమిస్తుంటారని గుర్తు చేశారు. తద్వారా రాష్ట్ర ప్రజలకు ఉపాధితో పాటు రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. పేదోళ్ల కష్టాలు తెలిసిన వారు కాబట్టే తాము ఎంత శ్రమ ఉన్న భుజాన వేసుకుని ఉదయం నుంచి రాత్రి వరకు పనిచేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు గైడెన్స్ ఇస్తున్నారు కాబట్టే కష్ట కాలంలో నిలబడగలుగుతున్నామన్నారు. గతంలో కంటే తల్లికి వందనం పథకాన్ని అధికంగా ఇస్తున్నామని, పెన్షన్లను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచామని, అన్నదాత సుఖీభవ పథకం కింద త్వరలోనే రైతులకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. గతంలో కంటే తాము సంక్షేమాన్ని రెట్టింపు చేశామని, అభివృద్ధిని పదింతలుగా చేస్తున్నామన్నారు. ఐదేళ్లు హెచ్.ఎల్.సి పనులు చేపట్టలేదని, తాము పనులు చేపట్టామని, ఎర్రగుంట గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేశామన్నారు. తన పూర్వీకుల రాజకీయ నేపథ్యం రాయదుర్గం నియోజకవర్గంతో ముడిపడిందన్నారు. అందువల్లే ఉరవకొండతో పాటు రాయదుర్గంతో గట్టి సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి క్షణం ప్రజాహితమే లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రజల విశ్వాసం, ఆశీస్సులతో ఎంపికైన ప్రభుత్వం పేదరికాన్ని దూరం చేయటానికి ఎంతగానో శ్రమిస్తోందన్నారు. ఐదేళ్ల వైకాపా దుష్టపాలన హెచ్.ఎల్.సి వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో హెచ్.ఎల్.సి అత్యవసర పనులకు అనుమతులు లభించాయన్నారు. వారందరి చలవవల్లే గండ్లు, పైపింగ్లు పడే పరిస్థితి నుంచి బయట పడగలుగుతున్నామన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ తో తనకున్న వ్యక్తిగత పరిచయాలతో సకాలంలో తగిన సూచనలు సలహాలు ఇస్తూ ముందుకు నడిపిస్తుంటారని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రితో పాటు పయ్యావుల అనేక నిద్రలేని రాత్రులు గడుపుతుంటారన్నారు. నిధుల సమీకరణ ప్రస్తుత పరిస్థితుల్లో పెద్ద కష్టంగా మారిందన్నారు. అయినప్పటికీ జిల్లాను ఏదో విధంగా అభివృద్ధి పరచాలనే దృఢ లక్ష్యంతో మంత్రి నిధులు సమకూర్చ గలుగుతున్నారన్నారు. ఇంత గడ్డు పరిస్థితుల్లో కూడా రూ.3800 కోట్లతో హంద్రీనీవా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే ఆగిపోయిన జీడిపల్లి బైరవాణి తిప్ప ప్రాజెక్ట్ పనులు పునః ప్రారంభించామన్నారు. ఆవులదట్ల, మాల్యం బ్రాంచ్ కాలువలకు నిధులు సమకూర్చి సకాలంలో పూర్తి చేయడానికి మంత్రి తోడ్పాటు అందించాలన్నారు. జల్ జీవన్ మిషన్ కింద ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న దశలో రాయదుర్గాన్ని కూడా ప్రతిపాదన చేయించుకొమ్మని ముందే అప్రమత్తం చేశారన్నారు. నేమకల్లు రిజర్వాయర్ తో పాటు హెచ్.ఎల్.సి ఆధునికరణ పనులను పూర్తి చేసుకోవడానికి మంత్రి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎర్రగుంట గ్రామంలో ఒక కోటి 72.99 లక్షల రూపాయల వేయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి, విప్ ప్రారంభించారు. తదనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వసతుల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత గ్రామంలోని ఎన్నే రంగస్వామి ఆలయం దగ్గరలోని హెచ్.ఎల్.సి కెనాల్ లో అండర్ టన్నెల్ (యుటి) పనులను మంత్రి, విప్ పరిశీలించారు. కాలువకు త్వరలో నీటిని విడుదల చేయనున్న నేపథ్యంలో పనుల పురోగతిని పరిశీలించారు. ఇప్పటికే చాలావరకు పనులు పూర్తి చేశామని, కాలువ నీటి పంపిణీకి ఎలాంటి సమస్య ఎదురు కాదని ఇంజనీర్లు వివరించారు. ఈ నెల 15 నుంచి హెచ్.ఎల్.సి, హంద్రీనీవా కాలువలకు నీటిని సరఫరా చేసుకోవడం జరుగుతోందని మంత్రి ప్రకటించారు. ఈలోగా మిగిలిన పనులను కూడా పూర్తి చేసి సక్రమ నీటి పంపిణీకి సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, కళ్లెకుర్తి లాలేప్ప, సుదర్శన్, ఆనంద్ రాజు, బసవరాజు, చంద్రశేఖర్ గుప్తా, బిటి రమేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలి



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గ బిజేపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని కోరారు. సర్వ ప్రాణికోటికి ఆక్సిజన్ అందించే మొక్కలు, చెట్లు కాపాడుకునే బాధ్యత అందరిపైన వుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాము, స్వరూప్,గంగాధర్ , ఆంజనేయస్వామి, సుబ్బయ్య, విష్ణువర్ధన్ రెడ్డి,బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు సైకిళ్లు వితరణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం వారికి యూనియన్ బ్యాంకు సోషియల్ పౌండేషన్ ట్రస్టు ముంబాయి వారి సౌజన్యంతో 30 (లేడీస్ -15 - జంట్స్ -15) సైకిల్స్ ను జేఎన్టీయూఏ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలకు ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య చేతుల మీదుగా వితరణ చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. పతి ఒక్కరు సైకిళ్ళు తొక్కడం వలన పొల్యూషన్ ను నివారించవచ్చునని, అదేవిధంగా మన శరీరం కూడా దృడంగా ఉంచుతుందని తెలిపారు. సైకిల్ తొక్కడం వలన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎన్నో లాభాలు ఉన్నాయని, ఇది గుండె జబ్బులు, మధుమేహం, ఊబకాయం వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని, ఇంకా మానసిక ఒత్తిడి తగ్గడం, శక్తిని పెంచుతుంది, బరువు తగ్గించడంలో చాలా భాగా ఉపయోగపడుతుందని తెలిపారు. అదే విధంగా యూనియన్ బ్యాంకు వారికీ జేఎన్టీయూఏ తరుపున అన్ని విధాలుగా అందుబాటులో ఉంటామని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. సైకిల్ తొక్కడం వలన పొల్యూషన్ ఎక్కువ భాగం తగ్గించ వచ్చునని, ఇది ఒక వ్యాయామం లాంటిదని, సైకిల్ తొక్కడం వలన కాళ్ళు, చేతులు, కోర్ కండరాలు బలోపేతమవుతాయని, ఇది మానవ శక్తితో నడపబడే రెండు చక్రాల వాహనమని, కాబట్టి తప్పనిసరిగా దినచర్యలో కొంతసేపు శారీరక శ్రమ చేయడం చాలా ప్రధానం. అందుకోసం క్రమం తప్పకుండా సైక్లింగ్ చేయడం ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. జేఎన్టీయూఏ తరపున యూనియన్ బ్యాంకు వారికీ అన్ని వేళల అందుబాటులో ఉంటామని తెలిపారు. అనంతరం యునియన్ బ్యాంకు రీజినల్ హెడ్ అనంతపురం జితేంద్ర కుమార్ మిశ్రా మాట్లాడుతూ జేఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయం వారిని అడిగిన వెంటనే వారు సైకిల్స్ కోసం ఒప్పుకోవడం చాలా ఆనందంగా ఉందని, తెలిపారు. అదే విధంగా సైకిల్ తొక్కడం వలన ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, ఆచార్య పి.ఆర్. భానుమూర్తి, ఆచార్య కే. మాధవి, డాక్టర్ శారద, ఏ ఆర్ ఎస్. నాగభూషణం, యునియన్ బ్యాంకు తరపున యునియన్ బ్యాంకు రీజినల్ హెడ్ అనంతపురం జితేంద్ర కుమార్, మిశ్రా, డిప్యూటి రీజినల్ హెడ్ శ్రీనివాస సరోజ్ ఠాకూర్, చీఫ్ మేనేజర్ శ్రీహరి, యూనియన్ బ్యాంకు మేనేజర్ మధు బాబు, సిబ్బంది వెంకటేష్, మురళి, బిందు, రంజిత, యూనివర్సిటీ నుంచి భోధన, భోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకారంలో వాసవి మాత



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర ఆలయంలో వాసవి మాత శుక్రవారం శాకాంబరి అలంకారంలో దర్శనమిచ్చారు. అనంతరం పురోహితులు మాట్లాడుతూ స్థానిక వాసవి కన్యకా పరమేశ్వర ఆలయంలో వెలిసిన వాసవి మాత కు శాకంబరి మాత అలంకరణలో అలంకరించి భక్తులకు దర్శనభాగం కల్పించారు. ఈ కార్యక్రమం ఆషాడ మాసం పురస్కరించి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. వాసవి కన్యకా పరమేశ్వరి మాతపూజా కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆర్యవైశ్య మహిళ మండలి సభ్యులు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు పూర:ఆర్య వంశస్థులు భక్తులు పాల్గొనడం జరిగింది. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వినియోగం నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో భక్తుల అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : బిజెపి ప్రధాన కార్యదర్శి సతీష్ చౌదరి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి ప్రధాన కార్యదర్శి సతీష్ చౌదరి మాట్లాడుతూ బండి సంజయ్ కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర మంత్రి వరకు ఎదిగారని అన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీ గ్రామ గ్రామాన విస్తరించడంలో బండి సంజయ్ కృషి చేశారని కొనియాడారు. ప్రతి కార్యకర్తకు భరోసా కల్పించడంలో బండి సంజయ్ ముందుంటారన్నారు.

## తెరపైకి ప్రోటోకాల్ వివాదం

### - మండల విద్యాధికారి పై డైరెక్టర్ కొంకరి కమలమ్మ ఆగ్రహం



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో ప్రోటోకాల్ వివాదం తెరపైకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం గురువారం మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా తాడిపత్రి మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. జరిగిన ఈ కార్యక్రమాలకు మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ కు ఆహ్వానం లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ స్థాయిలో ఉన్న నాకు ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనే హక్కు లేదా అని అధికారులను ప్రశ్నించారు. అలాగే పట్టణంలో జరిగిన పలు పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ కూడా మండల విద్యాధికారి కూడా ఆహ్వానించకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, మరియు ప్రభుత్వం ఉన్న అధికారులను కలిసి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ప్రోటోకాల్ విషయంపై మండల విద్యాధికారిని వివరణ కోరగా ఉన్నత అధికారుల నుంచి తనకు ఎలాంటి సమాచారం లేదని, ఇందులో ఎలాంటి ఉద్దేశపూర్వకంగా జరగలేదని ఆయన వివరణ ఇచ్చారు.

# పంచాయతీల అభివృద్ధికి సమన్వయంతో కృషి చేద్దాం





ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా పంచాయితీలను మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం తదితరులు సమన్వయంతో అభివృద్ధి చేసి, వాటిని బలోపేతం చేయాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక లయన్స్ క్లబ్ నందు 2023 - 24 ఏడాది పంచాయతీ సూచికపై పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి, శిక్షణ పొందిన పంచాయతీ కార్యదర్శి, ఒక డిజిటల్ అసిస్టెంట్ హాజరై వారికి పంచాయతీల అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు, పారిశుద్ధ్యం, చెత్త సేకరణ, వీధి దీపాల నిర్వహణ, వర్మి కంపోస్ట్ మార్కెటింగ్ విధానాలపై క్షేత్రస్థాయి పరిశీలన తదితర అంశాలపై వారికి దిశా నిర్దేశం చేశారు. పంచాయతీల అభివృద్ధికి మనందరం కట్టుబడి పని చేయాలని, ముఖ్యంగా ప్రజలకు ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. దోమల ఉధృతి నివారణకు అవసరమైన కార్యాచరణను బాధ్యతగా అమలు చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ, వాటి ఏర్పాటు సక్రమంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వినీత, వెంకటేష్ నాయక్, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్య, సైట్ ఇంజనీర్ దాక్షాయిని, మండల పరిషత్ ఏవో శంకర్, హౌసింగ్ ఏఈ అశ్వర్థ, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్ లు, ఏఎన్ఎం, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ ప్రకాష్ గౌడ్, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంఆర్పిఎస్ మండల మహిళ కమిటీ ఎంపిక..

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు యందు ఎం ఆర్ పి ఎస్ అనుబంధం సంఘాలు అయినా ఎంఆర్పిఎస్ మహిళ మండల కమిటీ ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది.అనంతపురం జిల్లా ఇన్చార్జ్ చిన్న సుబ్బరావు ఆదేశాలమేరకుకూడేరుమండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ఎమ్మార్పీఎస్ మహిళ మండల కార్యవర్గ సమావేశంనకు ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు జగ్గులస్వతంత్రకుమారి ముఖ్యఅతిది ;గ పాల్గొని మండల కమిటీని ఎంపిక చేయడం జరిగినది. మహిళమండల అధ్యక్షురాలుగ బళ్ళారి లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శిగ ఆత్మకూరు ఈశ్వరమ్మ, మహిళా కార్యవర్గ సభ్యులుగ వెంకటలక్ష్మమ్మ, శివమ్మ, నాగలక్ష్మి, వన్నూరక్క, రాజమ్మ, లక్ష్మీదేవి, చిన్న తిప్పమ్మ, రామాంజనమ్మ తదితరులను మండల కమిటీలో ఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు జగ్గులస్వతంత్ర కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాలో మండలాలలో గ్రామాలలోజరుగుతున్నటువంటి మహిళలపై దాడులు అత్యాచారాలు హత్యలు వీటిని అరికట్టే విధంగ మహిళ కమిటీ మహిళలు ఉద్యమాలు చేయాలని మహిళలకు అండగ ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ మహిళలకు తోడుగా ఉంటారని ఎవరూ అధైర్య పడకుండ ముందుకు వచ్చి ఉద్యమాల్లో పాల్గొనాలని జగ్గుల స్వతంత్రకుమారి మహిళలకు పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో మహిళలతో పాటు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు సీనియర్ నాయకులు పాల ఈశ్వరయ్య ఆంజనేయులు తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## మహతి సంగీత పాఠశాలలో వేడుకలు




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రెండవ రోడ్డు మహతి సంగీత 'పాట'శాల లో గురు పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాటశాల సభ్యులందరూ తమ గురువు కె.వి.మహీధర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిష్య బృందం విజ్ఞాన్ స్కూల్ డైరెక్టర్ యం.పి.శ్రీనివాసులు, టీచర్ శ్రీనివాసులు,ప్రొఫెసర్ సుధాకర్ బాబు,లంకా ప్రసాద్, నాగరాజు, శివరంగయ్య, శ్రీనివాస్, అంజనేయులు, ఆదినారాయణ రెడ్డి, రమారెడ్డి, ఝాన్సీ, ఇందిర, గాయత్రి, వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకుల జోలికొస్తే ఖబడ్దార్ మాసినేని రామయ్య..

### వాల్మీకి సేవాదళ్ పార్లమెంట్ అధ్యక్షులు బుల్లెట్ లింగమయ్య హెచ్చరిక..




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వాల్మీకిల జోలికొస్తే ఖబడ్దార్ మాసినేని రామయ్య అంటూ వాల్మీకి సేవాదళ్ పార్లమెంట్ అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య మాస్ వార్నింగ్ ఇచ్చారు. అనంతపురంలోని కోర్టు రోడ్ లో ఉన్న ఓ భవనంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. గుత్తి అనంతపురం పరిధిలోని హైవే సమీపంలో ఉన్న సర్వే నెంబర్ : 164 సి, 165 సి, నంబర్ లో గల రెండు ఎకరాల 80 సెంట్లు భూమి యల్లనూరు గ్రామానికి చెందిన కుల్లాయమ్మకు చెందినదన్నారు. ఈ భూమిని మాసినేని రామయ్య, మాసినేని అమరేంద్ర నకిలీ రికార్డులు సృష్టించి ఆన్లైన్లో తమ పేరును నమోదు చేయించుకున్నారని ఆరోపించారు. వాల్మీకి కుల్లాయమ్మ కుటుంబ సభ్యులకు చెందవలసిన భూమిని ఎలా తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకుంటారని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాసినేని రామయ్య, మాసినేని అమరేంద్ర బాధితులకు న్యాయం చేయని పక్షంలో ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ భూమి విషయంలో అన్ని రికార్డులు కుళ్లాయమ్మకే ఉన్నాయని, జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి న్యాయం చేయాలని వారు కోరారు. వాల్మీకిల జోలికి వస్తే ఊరుకునేది లేదని వాల్మీకి సేవాదళ్ పార్లమెంటు అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య హెచ్చరించారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు అనంతపురం జిల్లా క్రీడాకారిణులు





అనంతపురం విద్య మేజర్ న్యూస్ : హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీ నుండి 14వ తేదీ వరకు జార్ఖండ్ రాజధాని రాంచి లో జరుగుతున్న 15వ జాతీయస్థాయి సబ్ జూనియర్ మహిళల హాకీ పోటీలలో పాల్గొనబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు అనంతపురం జిల్లా కు చెందిన లక్ష్మి ఎంపికయ్యారు. అలాగే కాకినాడ లో జరిగే జూనియర్ జట్టుకు స్వీటీ ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారిణి లను హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ బి. సూర్యప్రకాష్, అనంతపురం జిల్లా సెక్రెటరీ అనిల్. పీడీ నాగరాజు గ్రామపెద్దలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేసారు.




## ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తామని పట్టించుకోని పాలకులు

### – వినతి పత్రాలకు విలువ ఇవ్వని అధికారులు

### – ఎమ్మెస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్

హిందూపురం మేజర్ న్యూస్: – కొత్తచెరువు లో గురువారం సీఎం ను కలవబోతే జిల్లా అధికారులు అడ్డుకున్న సందర్భంగా నిరసిస్తూ శుక్రవారం స్థానిక పట్టణంలోని హిందూపురం ప్రెస్ క్లబ్ లో విలేకరులతో ప్రెస్మీట్ నిర్వహించటం జరిగింది.దళితులపై దాడులు అరికట్టాలని, ఆర్ డి టి సంస్థకు ఎఫ్ ఆర్ సి ఎ రెన్యూవల్ అందించేలా కేంద్ర ప్రభుత్వానికి సిపార్సు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం ఇవ్వబోతే అధికారులు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పుట్టపర్తి ఎయిర్పోర్ట్ లో నిర్బంధించడం హేయమైన చర్య అని ఆవేదన వెక్తం చేశారు. రాజకీయ నాయకులకు శాలువాలతో,బొకేలతో వత్తాసు పలికే నాయకులకే హత్తు కుంటారా ప్రజాపాలనలో దళితులపై దాడులు అరికట్టాలని వినతులు ఇస్తే ఏమాత్రం పట్టించుకోరా అని ఎమ్మెస్ఎఫ్ జిల్లా అద్యక్షులు రవికుమార్ మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా అద్యక్షులు రవికుమార్,జై భీం పార్టీ నాయకులు నాగరాజు, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు మంజు, రమేష్, హనుమంతు, మధు,నారాయణస్వామి,నాగరాజు,రాజు,ప్రదీప్ పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగుపై ఇంటింటా అవగాహన



చిలమత్తూరు, మేజర్ న్యూస్: హిందూపురం శాసనసభ్యులు, పద్మ భూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం చిలమత్తూరు గ్రామ%శీ% బీసీ కాలనీ నందు పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బూత్ కన్వీనర్ మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో చేప ట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల రైతు సంఘం అధ్య క్షులు బ్రహ్మానంద రెడ్డి, 10వ కో క్లస్టర్ వివన్ గంగప్ప, తుమ్మల కుంట డీలర్ ఆది మూర్తి హాజరయ్యా రు.ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ లో భాగమైన తల్లికి వందనం, సంవత్స రానికి మూడు ఉచిత గ్యాస్ కనెక్షన్ గురించి వివరించారు.బి. రమేష్, గంగ అను దంపతులకు నలుగురు పిల్లలకు తల్లి కి వందనం పథకం ద్వారా 52,000 తల్లి ఖాతా లో జమ కావడంతో ఆ కుటుంబం కూటమి ప్రభుత్వం పై హర్ష వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు

హిందూపురం మేజర్ న్యూస్: – గురు పూర్ణిమ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఎస్ డి జి ఎస్ కాలేజ్ సెమినార్ హాల్ నందు గురువారం గురు పూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ.కార్యక్రమంలో గురు పూర్ణిమ లేదా వ్యాస పూర్ణిమ విశిష్టతను గురించి ఆర్ట్ అఫ్ లివింగ్ సీనియర్ టీచర్ రంగనాథ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎస్ డి జి ఎస్ కళాశాల సెక్రటరీ రాంప్రసాద్ , ప్రిన్సిపాల్ నాగేంద్ర కుమార్ , గోరంట్ల ఎంపీడీవో నరేంద్ర , విశ్రాంతి ఎంపీడీవో నారాయణస్వామి పాల్గొని జీవితంలో గురువు యొక్క ఆవశ్యకతను చక్కగా తెలియజేశారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వ్యవస్థాపకులు పరమ పూజ శ్రీ శ్రీ రవి శంకర్ గురుదేవుల సేవలను తెలియజేస్తూ ప్రతి వ్యక్తి రోజులో కొంత సమయాన్ని ఆధ్యాత్మిక జ్ఞాన సంపాదనకు సమాజ సేవకు కేటాయించాలని అనాదిగా వస్తున్నటువంటి మన భారతీయ గురు పరంపర సాంప్రదాయం ముందు తరాల వారికి అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్స్ వెంకటస్వామి, సత్యనారాయణ, శ్రీనివాసులు, రాంప్రసాద్, నాగిరెడ్డి, జనార్ధన్, మారుతి, ఎల్ఐసి గంగాధర్ ,గోవింద రెడ్డి, వాలంటీర్స్ దాదాపు ఆర్ట్ అఫ్ లివింగ్ 60మంది సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### 15 నుండి పాన్ ఇండియా ఆనంద ఉత్సవం

ఆర్ట్ అఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా ఆనంద ఉత్సవం కార్యక్రమం జూలై 15 వ తేది నుండి 20 వ తేది వరకు ఉదయం 5:30 నుండి 8: గం"ల వరకు సాయంత్రం 6: గంటల నుండి 8:30 వరకు సెమినార్ హాల్ ఎస్ డి జి ఎస్ నందు నిర్వహించడం జరుగుతుందని , కార్యక్రమంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సుదర్శన క్రియ , ప్రాణాయం, ధ్యానం , యోగా నేర్పబడును. పరమ పూజ్య శ్రీ శ్రీ రవిశంకర్ గురుదేవులు సమాజానికి అందించిన జ్ఞాన చర్చ ఉంటుందని తెలిపారు .జూలై 14 తేది సాయంత్రం 6 గంటలకు పరిచయ కార్యక్రమం ఉంటుందని కార్యక్రమం లో పూర్తి వివరాలు క్రింది నంబర్ల 9347966234,7416104213 ద్వారా పొందవచ్చని తెలిపారు.



# రసాభాసగా మారిన టిడిపి మండల కన్వీనర్ ఎంపిక..!

## – మండల కన్వీనర్ పదవి బీసీలకు కేటాయించాలంటూ డిమాండ్.!





శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం కేంద్రంలోని దుర్గాంజనేయ స్వామి కమ్యూనిటీ భవనంలో మండల టిడిపి ముఖ్య సమావేశం నిర్వహించినట్లు టిడిపి సంస్థాగత మండల పరిశీలకులు ఏలూరు రంగయ్య తెలియజేశారు.టిడిపి సంస్థాగత శింగనమల మండల పరిశీలకులుగా వేలూరు రంగయ్యను పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామ కమిటీలు పార్టీకి చెందిన అన్ని కమిటీలు పూర్తి చేయనున్నట్లు తెలియజేశారు. అందులో భాగంగా మండల కన్వీనర్ అర్హుల జాబితాను అధిష్టానం దృష్టికి తీసుకెళతామని తెలియజేశారు. అందులో భాగంగా మండల కన్వీనర్ పదవి కోసం పేర్లను నమోదు చేసుకున్నట్లు తెలియజేశారు.అందరు పేర్లు కలిపి దాదాపు 20మంది టిడిపి నాయకులు తమకు మండల కన్వీనర్ పదవిని కేటాయించాలని ముందుకు వచ్చినట్లు తెలియజేశారు మండల కమిటీ ఎంపిక కోసం పేర్లు నమోదు చేసుకొని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ముఖ్యంగా టిడిపి సీనియర్ నాయకులు గోరంట్ల మారుతి నాయుడు తమకు టిడిపి మండల కన్వీనర్ పదవి కేటాయించాలని లేదు బీసీ సామాజిక వర్గానికి చెందిన పెద్దమట్ల గొంధి అనిల్ కుమార్ యాదవ్ కు టిడిపి మండల కన్వీనర్ పదవి కేటాయించాలని టిడిపి క్యాడర్ పట్టుబట్టింది. సమావేశంనకు హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలు ఏక్కువ శాతం మంది అనిల్ కుమార్ యాదవ్ కే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. తమ నాయకుడు మండల కన్వీనర్ అంటే కాదు తమ నాయకుడు మండల కన్వీనర్ అంటూ వారిని భుజాలపైకి ఏత్తుకుని కేకలు వేయడం జరిగింది. దీంతో రెండు గ్రూపుల మధ్య తోపులాట జరిగింది. దీంతో అక్కడికి చేరుకున్న శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్సై విజయ్ కుమార్ వారి పోలీస్ సిబ్బందితో వచ్చి ఇరు వర్గాల వారిని సముదాయించి పంపించడం జరిగింది. దీంతో సమస్య సద్దుమణిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ య.ఆదినారాయణ,టిడిపి సీనియర్ నాయకులు చెంద్రాయుడు యాదవ్, మారుతి నాయుడు, అనిల్ కుమార్ యాదవ్, బోయ సత్యనారాయణ, ఈశ్వర్ రెడ్డి, చిదానంద నాయుడు, గుర్రం లక్ష్మీనారాయణ, మాసుల చంద్ర మోహన్, చితంబరి దొర, జిలాన్ సాబ్ ,సీ.వెంకటేష్ , నాయకులు కాయల రమణ యాదవ్ ,సురేష్ ,మహేష్ ,మెండెంవెంకటకృష్ణ, సురేంద్ర యాదవ్ ,బెస్త నారాయణ స్వామి,పట్నం నాగేష్ ,చిన్న ఆంజనేయులు, బ్యాళ్ళ సుదర్శన్ , చిన్నజలాలపురం కుళ్ళాయప్ప, సుధాకర్ ,దాసరి గంగాధర,డేగల శీనా,డాల్ వీరా,ఫక్రుద్దీన్ ,బోయ వీరాంజి, బోయ సురేష్ ,వడ్డే అంజి,జడేజా,శంకర్ రాయల్ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

## – ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రాజారెడ్డి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:ఇంజినీరింగ్ కార్మికులకు పారిశుద్ధ్య కార్మికులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలు రోజురోజుకు అధ్వాన్నంగా మారుతున్నాయన్నారు. కార్మికుల వేతనాలు పెరగకపోవడం, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు, ఇదే రంగంలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు రూ .21 వేలు వేతనం ఇస్తుంటే ఇంజనీరింగ్ కార్మికులకు మాత్రం రూ .15 వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు.6 సం,,ల కిందటి వరకూ సమానంగా ఉన్న వేతనాన్ని పోయిన ప్రభుత్వం విధానాలు మార్చి ఇంజనీరింగ్ కార్మికులకు అన్యాయం చేసిందన్నారు.ప్రభుత్వ ఉద్యోగులనే పేరుతో కనీసం సంక్షేమ పథకాలు కూడా ఇవ్వడం లేదన్నారు, 60 సం,,లు పూర్తయిన కార్మికులను అర్ధాంతరంగా తొలగించి ఒట్టి చేతులతో ఇంటికి పంపుతున్నారని విమర్శించారు. సమస్యలపై అనేక మార్లు అధికారులు,ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకుపోయినా పలితం లేకుండా పోయిందని రాష్ట్ర రాజధాని స్థాయిలో చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని జులై 15 న ఛలో విజయవాడ నిర్వహిస్తున్నామన్నారు,ఇప్పటికైనా కార్మికులు పడుతున్న బాధలు చూసి సమస్యలు పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,కోశాధికారి వేణుగోపాల్,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని కొరివిపల్లి గ్రామానికి చెందిన జగన్నాథ్ రెడ్డి(46)అనే వ్యక్తి పురుగుల గడ్డి మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలియజేశారు.ఎస్ఐ వివరాల మేరకు జగన్నాథ్ రెడ్డి గతంలో హౌసింగ్ డిపార్ట్ మెంట్ పనిచేస్తుండే వారిని తెలియజేశారు.ఆయన కుటుంబ అవసరాల కోసం వ్యక్తిగత అవసరాల కోసం లోన్ యాఫ్ ల ద్వారా వివిధ రకాలుగా అప్పులు చేసుకుని వాటిని ఏలా తీర్చాలో దిక్కుతోచక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోందన్నారు.

## పాఠశాలలో స్టేజ్ నిర్మాణానికి రూ. 50,000 వితరణ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండలంలోని కొండకమర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏమైనా కార్యక్రమాలు నిర్వహించాలంటే డయాస్ లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏమైనా సమావేశాలు నిర్వహించుకోవాలని ఇబ్బందిగా మారింది. దీంతో డయాస్ (స్టేజ్) నిర్మాణం కోసం సహాయం కావాలని కోరడంతో ప్రధానోపాధ్యాయులు కృష్ణా నాయక్ కు జనసేన నాయకులు కొండ బోయిన సతీష్ రూ. 50 వేలు అందజేశారు. స్టేజ్ నిర్మాణానికి సాయం చేసిన సతీష్ కు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన నల్లమాడ మైనార్టీ నాయకులు సలాం ఖాన్



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు లో గురువారం నిర్వహించిన తల్లికి వందనం మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి హాజరయ్యారు. సందర్భంగా నే జిల్లా కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు మైనార్టీ నాయకులు సలాం ఖాన్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆపై ముఖ్యమంత్రి కార్యక్రమంలో ఆయన సైతం పాల్గొనడం జరిగింది.

## గాయపడిన వైయస్సార్సీపి నాయకుడు రామచంద్రప్ప

### - పరామర్శించిన వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మెలవాయి గ్రామానికి చెందిన మహిళ ఎంపీటీసీ భర్త రామచంద్రప్ప గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప శుక్రవారం నాయకుల తో కలిసి ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్లి, రామచంద్రప్పను వారు పరామర్శించారు. అనంతరం మెరుగైన వైద్యం ఆయనకు అందించాలని డాక్టర్లకు వారు సూచిస్తూ, అన్ని రకాలుగా అండగా ఉంటామని వారికీ మనోధైర్యం కల్పించారు. అనంతరం 1000 రూపాయలు ఆర్థిక సాయం గా వారికీ అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆనందంగారెడ్డి, జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్, మండలపల్లి సర్పంచ్, గుడిబండ మండల ఉపాధ్యక్షులు అశ్వర్థ, మండల సెక్రెటరీ అంజలి, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే తిమ్మారెడ్డికి ఘన నివాళులు

### - వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్ రెడ్డి, నాయకులు



మడకశిర,మేజర్ న్యూస్:: భారతంలో కర్ణుడి యొక్క దానగుణాన్ని పుస్తకాలలో చదివారు.అయితే అచ్చం అలాంటి వ్యక్తి మడకశిరలో కూడా ఉండేవాడని అనునిత్యం ప్రజల్లోనూ నాయకుల్లోనూ చర్చ నడుస్తూనే ఉంటుంది.ఎవరికో ఒకరికి సహాయం చేస్తేనే మంచివాడని గొప్పవాడని పొగడ్తలతో ముంచెత్తుతారు.మరి అలాంటిది మడకశిర నియోజకవర్గంలో అడిగిన ప్రతి ఒక్కరికి సాయం అందించిన వ్యక్తిని ఏమనాలి,స్కూళ్లకు కాలేజీలకు లక్షలు విలువచేసే తన సొంత ఆస్తిని ధారా దత్తం చేసిన వ్యక్తిని ఏమనాలి,దేవాలయాలకు ఆస్తులను దానం చేసిన వ్యక్తిని ఏమనాలి,తన మతం కాకపోయినా మసీదులకు సైతం తన ఆస్తిని రాసిచ్చారంటే అతన్ని కచ్చితంగా కలియుగ దాన కర్ణుడుగా అభివర్ణించాల్సిందే ఇంతటితో ఆగకుండా పేదలకు విద్యాదానం,నిరుపేదల వివాహాలకు ఆర్థిక సహాయాలు అందించిన ఘనత కేవలం మడకశిర మాజీ శాసనసభ్యులు స్వర్గీయ వై తిమ్మారెడ్డికి మాత్రమే దక్కుతుందని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ వైసి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని సరస్వతి విద్య మందిరం లో వై తిమ్మారెడ్డి 30 వ వర్థంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైసి గోవర్ధన్ రెడ్డి,మండల కన్వీనర్ రామిరెడ్డి, ఎంపీపీలు కవిత సత్యనారాయణ, కవిత విజయ రంగే గౌడ్,కేశవరెడ్డి,టౌన్ కన్వీనర్ సతీష్,వైఎస్ఆర్సిపి నాయకులు నరసింహ, గోపి,నాగేష్, ధను, లక్ష్మీనారాయణ, వాసిమ్ భేగ్, ఘునందన్, ఓం కుమార్, జబి ఉల్లా, సరస్వతి విద్యా మందిరం కమిటీ అధ్యక్షులు గుడ్డంపల్లి హనుమంత రెడ్డి,బద్రీనాథ్ తదితరులు హాజరయ్యారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి ప్రమోషన్లలో రిజర్వేషన్లపై ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి హైకోర్టు కామన్ ఆర్డర్ సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన అధికారుల కమిటీ అనుకూల సిఫార్సులు చేయడంతో ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి ఎం రవిశంకర్ గురువారం కృతజ్ఞతలు తెలిపారు. హైకోర్టులో కమిటీ సిఫారసులు, జర్నల్ సింగ్- 2 జడ్జిమెంట్ ప్రకారం వాదనలుగా వినిపించాలని కోరారు. భవిష్యత్తులో కూడా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కులను కాపాడడంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధత తో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### - వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాల్సిందే, రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు డిమాండ్..



అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరిం గ్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహిస్తున్నారు అందులో భాగంగా , నేడు మున్సిపల్ ఆఫీస్ ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో రౌండ్ టేబుల్ సమావేశం. ఏర్పాటు చేశారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం నగర గౌరవాధ్యక్షులు గోపాల్ అధ్యక్షత వహించగా, సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర కుమార్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎసురత్నం, వైయస్ఆర్టియు జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బలరంగయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శ్యామల, మెడికల్ డిప్రజెంటివ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి లతీఫ్, ఆటో యూనియన్ నగర కార్యదర్శి ఎస్టీఆర్ శ్రీనివాసులు, ఆవాజ్ నగర అధ్యక్షులు ఇర్ఫాన్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణ హాజరై మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు ఈనెల 12 అర్ధరాత్రి నుంచి చేపడుతున్న నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు.. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, అనేక రోజులుగా మీరు పోరాటం నిర్వహిస్తున్న సమస్యలు పరిష్కరించకుం డా చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని, మీ పోరాటానికి ప్రజల మద్దతు, ప్రజా సంఘాల మద్దతు కూడగట్టుకొని, మరింత ఉధృతంగా పోరాడాలని కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు అందరం కూడా మీకు వెన్నంటే ఉంటామని మీ పోరాటానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తామని తెలియజేశారు. ప్రభుత్వం మొండిగా పోకుండా వీరి సమస్యలు పరిష్కరించి, జీవోల ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 12 అర్ధరాత్రి నుండి ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె నిర్వహిస్తే రాష్ట్ర వ్యాప్తంగా మంచినీరు, వీధిదీపాలు అనేక రకాల సేవలు నిలిచిపోతాయని దీనికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని తక్షణమే జోక్యం చేసుకొని సమ్మెను నివారించాలని, లేకపోతే ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు వారితో పాటు మేము కూడా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏటీఎం నాగరాజు, పారిశు ధ్య కార్మికుల సంఘం నగర కార్యదర్శి తిరుమలేశు, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, నగర అధ్యక్ష కార్యదర్శులు ఓబుళపతి, మురళి, కోశాధికారి పోతులయ్య,శివన్న, రవి కిరణ్, రవి, గౌస్ రాజేంద్ర, లక్ష్మీ సుజాత వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు..

## మహిళలంటే జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకు గౌరవం లేదు

### - నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి బేషరతుగా ప్రశాంతిరెడ్డికి క్షమాపణలు చెప్పాలి

### - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర, మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నుండి వైసీపీ కార్యకర్తల వరకు మహిళలంటే గౌరవం లేకుండా, మహిళలను కించపర్చడం, వారి వ్యక్తిత్వాన్ని హననం చేసేలా మాట్లాడడం ఆనవాయితీగా మారిపోయిందని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మండిపడ్డారు. స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే తమ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,అసెంబ్లీ వేదికగా మహిళలను అవమానపర్చినా, సాక్షి డిబేట్ లో రాజధాని అమరావతి మహిళలను వేశ్యలతో పోల్చుతూ మాట్లాడి మహిళల వ్యక్తిత్వాన్ని దెబ్బతీసినా.. మాజీ కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి మహిళల గురించి అనుచిత వ్యాఖ్యలు చేసినా జగన్మోహన్ రెడ్డి ఏనాడూ ఖండించలేదన్నారు. . జగన్ సొంత చెల్లెలు వైఎస్ షర్మిల హైదరాబాద్ లో తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, తన ఫోన్ సంభాషణను జగన్మోహన్ రెడ్డి విన్నారని చెప్పారు. ఇంతకంటే నీచమైన సంస్కృతి మరొకటి లేదు, ఇంతకంటే దిగజారిపోయిన వ్యక్తిని ఎక్కడా చూడలేదన్నారు.. తాజాగా కొవ్వూరు మాజీ శాసనసభ్యుడు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కొవ్వూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రపంచం మొత్తం చూసింది. అత్యంత నీచమైన, జుగుప్సాకరమైన భాషలో మహిళలు తలదించుకునేలా ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడాడు. విధివశాత్తు ప్రశాంతిరెడ్డి రెండవ వివాహం చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు, నెల్లూరుజిల్లాలో అత్యంత మంచిమనస్సు ఉన్న, పేరుప్రఖ్యాతులు ఉన్న వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిగారిని వివాహం చేసుకుంది. ఇలాంటి కుటుంబానికి చెందిన ప్రశాంతిరెడ్డిని అవమానించేలా, కించపరిచేలా తన పార్టీ నాయకుడు మాట్లాడితే కనీసం జగన్ స్పందించలేదంటే మహిళల పట్ల, వారి గౌరవంపట్ల ఏమాత్రం గౌరవం లేదని స్పష్టంగా తెలుస్తోందన్నారు. మహిళలను కించపరిచేలా మాట్లాడిన వ్యక్తులను రాష్ట్ర ప్రభుత్వం ఉపేక్షించే పరిస్థితి లేదని ఆయన తెలిపారు.సమాజంలో తలదించుకునేలా, అసహ్యించుకునేలా మాట్లాడిన ప్రసన్నకుమార్ రెడ్డిలో పశ్చాత్తాపం లేకపోగా, తన వ్యాఖ్యలను సమర్థించుకోవడం తన అహంకారానికి నిదర్శనంగా చెప్పవచ్చునని ఆయన తెలిపారు.

## వ్యక్తి దారుణ హత్య పొడిచి హత్య

### - వివాహేతర సంబంధమే హత్యకు కారణం



కదిరి టౌన్, మేజర్ న్యూస్: గ్రామానికి చెందిన ఓ మహిళతో వివా హేతర సంబంధం ఉందన్న కక్షతో కళ్ళల్లో కారం పొడి కొట్టి.. కత్తితో పొడిచి దారుణ హత్యకు గురైన సంఘటన శుక్రవారం కదిరి పరిధిలోని బందార్లపల్లి లో చోటు చేసుకుంది. కదిరి రూరల్ పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు బందార్లపల్లికి చెందిన నవీన్ కుమార్ మగ్గం నేసుకుంటూ జీవనం సాగించేవాడు. అదే గ్రామానికి చెందిన ఓ అనే వ్యక్తి కదిరి పట్టణంలో హోటల్లో పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఇద్దరు మంచి మిత్రు లు గానే ఉన్నారు. నవీన్ కు భార్య మృతి చెందింది. విశ్వనాథ భార్య తో నవీన్ కుమార్ వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ విషయం తెలిసి పలుమార్లు పద్ధతి మార్చుకోవాలని నవీన్ ను విశ్వనాథ్ హెచ్చరించాడు. కానీ హెచ్చరికలు పట్టించుకోలేదు. ఈ క్రమంలో ఎలాగైనా అంతం చేయాలని కక్షతో శుక్రవారం ఉదయం బహిర్భూమికి వెళ్లేందుకు నవీన్ ఊరు బయటకు వెళ్ళాడు. అప్పటి కే నవీన్ ను అంతం చేయడానికి విశ్వనాథ్ జేబులో కారంపొడి ఉంచుకొని కళ్ళల్లో కారం పొడి చల్లి కత్తితో కత్తితో ఐదు సార్లు పొడిచి నవీన్ కుమార్ (35)అక్కడికక్కడే హత్య చేశారు. కానీ నవీన్ ను హత్య చేసిన విషయం పోలీసులకు ఫోన్ చేసి తెలిపారు. సమాచారం మేరకు కదిరి రూరల్ అప్ గ్రేడ్ సి నిరంజన్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి శవాన్ని పోస్టుమార్టం కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. నిందితున్ని అదుపులోకి స్టేషన్కు తరలించారు. కాగా మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇంటి పెద్ద హత్యకు గురి కావడంతో పిల్లలు దిక్కులేని వారయ్యారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.




## మహాసభల నిర్వహణపై కరపత్రాల ఆవిష్కరణ

కదిరి, మేజర్ న్యూస్: ఈనెల 27, 28 వ తేదీలలో పట్టణంలో నిర్వహించే సిపిఎం జిల్లా మహా సభల కరపత్రాలను శుక్రవారం పార్టీ కార్యాలయంలో నాయకులు విడుదల చేశారు. పట్టణ కార్యదర్శి జి.ఎల్ నరసింహులు మాట్లాడుతూ నిత్యం ప్రజల బాగు కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిజాయితీగా, నిస్వార్థంగా, నికరంగా పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా మహాసభలు జయప్రదానికి పట్టణ ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాడుతుందన్నారు. కార్మికులు చేపట్టిన అన్ని పోరాటాలకు సిపిఎం ఉండగా నిలిచిందన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ కోసం, పంట నష్ట పరిహారం కోసం, వ్యవసాయ కూలీల సమస్యలు, సామాజిక సమస్యల మీద సిపిఎం అనేక ఆందోళన చేసిందన్నారు. టిడ్కో ఇల్లు, జగనన్న ఇల్లు పూర్తి చేసి పేదలకు ఇవ్వాలని పోరాటాలు చేశామన్నారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టి మతోన్మాద ప్రయత్నాలను సిపిఎం ఎండ గట్టిందన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు కోసం ఆందోళనను నిర్వహించామన్నారు. ఈ జిల్లా మహాసభ లో జిల్లాలో ని రైతులు, కార్మికులు, ఉద్యోగులు, ప్రజానికం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళిక చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జి. ఎల్ నరసింహులు తో పాటు నాయకులు బాబ్జాన్, సాంబ శివ, జగన్మోహన్, ముస్తక్ అలీ, రామ్మోహన్, రఫీ, సుధాకర్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ వేడుకలు



పుట్టపర్తి.మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. శుక్రవారం జరిగిన కార్యక్రమానికి రీజియన్ నాయకులు ముత్యాలప్ప అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ నాయకులు చంద్ర శేఖర్, రీజియన్ కార్యదర్శి శ్రీనివాసులు హాజరై కేక్ కట్ చేశారు. ఎంప్లాయిస్ యూనియన్ యొక్క గొప్పతనాన్ని,గత 74 సంవత్సరాల నుంచి యూనియన్ కార్మికుల శ్రేయస్సు కోసం చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను గురించి కూలంకషంగా వివరించారు. భవిష్యత్తులో ఉద్యోగుల శ్రేయస్సు కోసం యూనియన్ ఎటువంటి ఉద్యమాలకు పిలుపునిచ్చిన ప్రతి ఒక్కరూ సన్నద్ధమై ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కోశాధికారి రమణప్ప, మహిళా నాయకురాలు రుక్మిణి, సీనియర్ నాయకులు ఏఎన్జి రెడ్డి,డిపో సెక్రటరీ సాదక్ పీరా, డిపో అధ్యకులు రమేష్ బాబు,ఆనంద్ బాబు, ఆదెన్న, పెద్దన్న,డిపో ప్రచార కార్యదర్శి నాగార్జున ఉద్యోగులు పాల్గొన్నారు.

## డెంగ్యూతో మహిళ మృతి



అనంతపురం, మేజర్ న్యూస్ : డెంగ్యూ జ్వరంతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలివి. బుక్కరాయస˘ముద్రం మండలం పి కొత్తపల్లి గ్రామానికి చెందిన షేక్ చాందిని ని ఒకటిన్నర సంవత్సరము క్రితం కల్లూరు గ్రామానికి చెందిన షేక్ సాదిక్ తో వివాహమై రెండు నెలల పాప కూడా ఉన్నది.ఈ నెల ఆరో తేదీన ఆమెకు తీవ్రమైన జ్వరం రావడంతో పామిడి ప్రభుత్వా సుపత్రిలో చూపించగా డెంగ్యూ జ్వరం అని తెలడంతో అనంతపురంలోని సవేరా ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అనంతరం మరి ఒకసారి పరీక్ష నిర్వహించారు. డెంగ్యూగా నిర్ధారణ కావడంతో అక్కడే రెండు రోజులపాటు చికిత్సలు అందించారు. అప్పటికీ జ్వరం తగ్గకపోగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు.

## ఇన్‌ఛార్జ్ తహసిల్దార్‌గా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల ఇంచార్జ్ తహసిల్దార్ గా డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించి రారు. ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ అనంత చారి ఇటీవల పదవీ విరమణ పొందారు. ఆయన స్థానంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రస్తుతం ఇంచార్జ్ తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. రైతులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా తమ విధులు నిర్వహిస్తామని ఆయన చెప్పారు.

# ఆధార్ సెంటర్లో అధిక వసూళ్లపై చర్యలేవి...?

### – ఆ డిజిటల్ అసిస్టెంట్ మాకొద్దు

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామ సచివాలయంలో ఆధార్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న డిజిటల్ అసిస్టెంట్ వీరేష్ ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధిక చార్జీలు వసూలు చేస్తున్నాడని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ కార్డు నందు పేర్లు నమోదు,మార్పు చేర్పులు, పుట్టిన తేదీ, లింగము, చిరునామా,ఫోన్ నెంబర్ లింకు,బయోమెట్రిక్ అప్డేట్, ఫోటో అప్డేట్ తదితరవాటికి 50 రూపాయలు తీసుకోవాల్సి ఉండగా ఇందుకు భిన్నంగా ఇష్టానుసారంగా రూ.100 నుండి రూ.150 రూపాయలు దాకా వసూలు చేస్తున్నాడని గ్రామస్తులు ఫోటోలు వీడియోలు తీసి వాట్సాప్ గ్రూపు లో వైరల్ చేశారు. కొత్తగా పుట్టిన పిల్లలకు ఆధార్ కార్డు పూర్తిగా ఉచితంగా నమోదు చేయాల్సి ఉంది అదేవిధంగా 5 సంవత్సరాలు దాటిన పిల్లలకు బయోమెట్రిక్ ఉచితంగా అప్డేట్ చేయాల్సి ఉండగా ఉన్న ధర కంటే అధికంగా వసూలు చేస్తున్నాడు. లబ్ధిదారులకు ఆధార్ లో నమోదు చేసిన తర్వాత ఇచ్చే రసీదులో అమౌంట్ కనబడకుండా దాన్ని చింపేసి ఇవ్వడం జరుగుతుందని ఇది ఏంటి అని ప్రజలు ప్రశ్నించగా మీ ఆధార్ అప్డేట్ ను క్యాన్సిల్ చేస్తానని బెదిరిస్తున్నాడని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు తెలుపుతున్నారు. బహిరంగంగానే 150 రూపాయలు ఇవ్వండి అని లేకుంటే బయోమెట్రిక్ అప్డేట్ చేయడం కుదరదని చెబుతున్నాడని గ్రామస్తులు తెలిపారు. అధికారి డిజిటల్ అసిస్టెంట్ వీరేష్ ను ఎవరైనా నిలదీసి ప్రశ్నిస్తే నాకు ఖర్చులు ఉంటాయని మీ సర్టిఫికెట్లను స్కానింగ్ అప్లోడ్ చేశాను అని చెబుతున్నాడని అంటున్నారు. ఈ అగలి మండలం మారుమూల ప్రాంతమని నన్ను బదిలి చేయిస్తే ఇక్కడికి ఎవరూ రారని ఈ రకంగా ప్రజలను ముక్కు పిండి వసూలు చేసి దోపిడీకి పాల్పడుతున్న అధికారిని సస్పెండ్ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇతనికి ప్రభుత్వం ఇచ్చే జీతం కన్నా ఆధార్ కార్డులో ఫోటోలు తీయడము ఆధార్ అప్డేట్ కు అధిక చార్జీలు తీసుకోవడంతో సుమారు నెలకు రూ.60000 పైగా అవినీతి డబ్బులు సంపాదిస్తున్నాడని ఇలాంటి అవినీతి అధికారిపై ఉన్నతాధికారులు స్పందించి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# బసవేశ్వర ఆలయంలో చోరీకి యత్నం

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : లింగాయత్ సామాజిక వర్గానికి సంబంధించిన ఓ ఆలయంలో చోరీకి యత్నించిన ఘటన హీరేహాళ్ మండల పరిధిలో చోటుచేసుకుంది.. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు హీరేహాళ్ మండలంలోని కూడ్లురు పంచాయతీలో గురువారం నాడు పుణ్యం కావడంతో అర్ధరాత్రి దొంగలు బసవేశ్వర ఆలయంపై ఉన్నా కలశ స్తంభాన్ని తవ్వే ప్రయత్నం చేశారు... గతంలోనే బసవేశ్వర ఆలయంలో అదే పంచాయతీకి సంబంధించిన పలువురు పట్టుబడిన విషయం విధితమే.. ఈ నేపథ్యంలో లింగాయత్ సామాజిక వర్గానికి సంబంధించిన బసవేశ్వర ఆలయం పైన ఉన్న కలశాన్ని దొంగలించే ప్రయత్నం చేశారు సగం ఒరిగిన ఉండడంతో అర్ధరాత్రి శబ్దాలు రావడంతో గ్రామస్తులు ఉలిక్కిపాటు పడ్డారు.. ఈ క్రమంలోనే గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు తమ ఆరాధ్య దైవం అయినటువంటి బసవేశ్వర ఆలయంలో ఈ గోరాతి ఘోరాలు జరుగుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యాడా అంటూ ఆ సామాజిక వర్గానికి సంబంధించిన భక్తులు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ కల స్తంభాన్ని తొలగిస్తామంటూ పలువురు గ్రామ పంచాయతీకి సంబంధించిన వ్యక్తులే బాహాటంగా గతంలో గ్రామంలో చెప్పుకొచ్చారు.. తమ ఆలయంలోనే ఇంత జరుగుతున్నా



పట్టించుకోకపోవడంపై లింగాయత్ సామాజిక వర్గానికి సంబంధించిన భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై సమగ్రంగా విచారణ చేపట్టి నిందితులను పట్టుకుని శిక్షించాలని భక్తులు కోరుకుంటున్నారు. ఈ ఘటనపై రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి గ్రామంలోనే ఆలయం కు వెళ్లి విచారించినట్లు సీఐ తెలిపారు. ఆలయంలో చోరీకి యత్నించిన నిందితులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, వారిపై కేసు నమోదు చేస్తున్నట్లు సీఐ వెంకటరమణ పేర్కొన్నారు..

## కనేకల్లులో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

### – రాష్ట్ర కళాశాల విద్యాశాఖ అధికారికి పిడిఎస్‌యూ విజ్ఞప్తి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా కనేకల్లు మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పిడిఎస్ యూ ఆధ్వర్యంలో విజయవాడలోని రాష్ట్ర కళాశాలల విద్యాశాఖ అధికారి డైరెక్టర్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కే భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మహర్షి,రాష్ట్ర సహాయ కార్యదర్శి జి .వీరేంద్ర ప్రసాద్,రాజేష్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా కనేకల్లు మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నామని, మండల వ్యాప్తంగా 1000 కి మందికి పైగా విద్యార్థులు ప్రతి సంవత్సరం డిగ్రీ చదవాలంటే 30 కిలోమీటర్లు ప్రయాణించి చదువుకోవాల్సి వస్తుందని, కొంతమంది విద్యార్థులు ఆర్థిక స్థోమత లేక చదువులను దూరం చేసుకుంటున్నారన్నారు. గతంలో ఎమ్మెల్యేలకి, విద్యాధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు డైరెక్టర్ కు వివరించారు. గ్రామీణ పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం వెంటనే కనేకల్లు మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, జిల్లా కోశాధికారి బండారు శంకర్,రాష్ట్ర నాయకులు రమణ, పిడిఎస్యు నాయకులు తేజ అస్లాం, తదితరులు పాల్గొన్నారు.



## యాదవుల అభివృద్ధికి కృషి చేయండి

### మంత్రిని కలిసిన యాదవ సంఘం నాయకులు

సోమందేపల్లి మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని శ్రీ వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్మవరం పట్టణంలో ఆరోగ్య విద్య సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో పూలమాలలు బొకేతో సన్మానించారు, ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ యాదవులు విద్య వైద్య ఆర్థిక రాజకీయంగా అన్ని రకాలుగా వెనుకబడి ఉన్నారని అందుకోసం రాష్ట్ర మంత్రిగా జనాభా నిష్పత్తి ప్రకారం యాదవులు అత్యధిక శాతం ఉన్నారని ఈ ప్రాంతాలలో కూడా యాదవులు ఎక్కువ శాతం ఉన్నారని అన్ని రకాలుగా అభివృద్ధి కొరకు కృషి చేయాలని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ,సోమందేపల్లి యాదవ సంఘం అధ్యక్షులు మహేష్ యాదవ్, గోపాల్ యాదవ్ ,లక్ష్మీకాంత్ యాదవ్, ధను యాదవ్, రాజగోపాల్ యాదవ్, మైలార్ యాదవ్, శివా యాదవ్ , శివ శంకర్ యాదవ్, రమేష్ యాదవ్ , నాగరాజు యాదవ్ ,సురేందర్ యాదవ్ ఆదినారాయణ యాదవ్ ,ఎల్ఐసి అంజి యాదవ్, ఆదినారాయణ యాదవ్, మధు యాదవ్, ప్రభాకర్ యాదవ్ ,లక్ష్మీనరసింహులు యాదవ్ ,హనుమంతు యాదవ్, కిష్టప్ప యాదవ్ ,వెంకటేష్ యాదవ్ , శీను యాదవ్, రాము యాదవ్, ఓబులేష్ యాదవ్ , రామకృష్ణ యాదవ్ ,మైలారి యాదవ్ ,బద్రి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.





## ప్రపంచ జనాభా దినోత్సవం..

కూడేరు మేజర్ న్యూస్: స్థానికమండలకేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడేరు వైద్యధికారిణి డాక్టర్ పి. ఉషారాణిఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడంజరిగినది. ఈ సందర్భంగాఆమెమాట్లాడుతూ బాల్యవివాహాలు పిల్లలకు తల్లిదండ్రులుచేయకూడదు అని, స్త్రీ వివాహ వయస్సు 18సం "బిడ్డ కు బిడ్డ వ్యవది కనీసం 3సం "పాటించాలి అని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలకు ప్రతి నెల 9వ తేదీనప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడేరు నందు డాక్టర్లుఅన్నీ రకాల రక్త పరీక్షలు చికిత్స చేసి ఉచితంగా మందులు ప్రభుత్వం అందజేస్తుందన్నారు, అదేవిదంగా అవసరం ఉన్న గర్భిణీ స్త్రీలకు ఉచితంగా స్కానింగ్ సెంటర్స్ కు రెఫర్ చేయడం జరిగినది. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది సి హెచ్ ఓ బాల సరోజ,సూపర్ వైజర్స్ రవీంద్ర, యశోద,యం యల్ హెచ్ పి లు, ఆశాలు పాల్గొన్నారు.

### కలుగోడు గ్రామంలో ఇంటింటికి

## పర్యటించిన కాలువ భరత్



గుమ్మగట్ట ,మేజర్ న్యూస్: గుమ్మఘట్ట, మండలం కలుగోడు గ్రామంలో లో యువ నాయకుడు కాలువ భరత్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఏడాదిలో చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కరపత్రాలు ద్వారా వెల్లడించారు. కలుగోడు గ్రామంలో శుక్రవారం విచ్చేసిన భరత్ కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి పాలన సాగుతోందని అన్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే 90 శాతం హామీలను నెరవేర్చిందని తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని పేదల సంక్షేమ ప్రభుత్వమని ప్రజలకు వెల్లడించారు. ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని టీడీపీ యువనయకుడు కాలువ భరత్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇన్చార్జి కాలవ సన్నన్న,బేలోడు టిడిపి యువ నాయకుడు సంజీవ టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ధాన్యాల నూర్పుడి కల్లం ప్రారంభం

### – టింబక్టు మేరీ బబ్లు గంగూలీ

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : చందకచెర్ల పంచాయతీ, భీమరాయనపల్లి గ్రామంలో టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులు పండించిన పంటలను ఆరబెట్టుకోవడానికి ట్రాక్టర్లు, లేదా ఎద్దులతో నూర్పిడి చేయడానికి ఉపయోగపడే కలమును శుక్రవారం టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ అధినేతలు మేరీ, బబ్లు గంగూలీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ తాము పండించిన ఏ పంట నైనా ఆరబోసుకోవడానికి నూర్పుడి చేయడానికి అనువుగా కలమును ఏర్పాటు చేసిన టింబక్టు కలెక్టివ్ కు తాము ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మేరీ, బబ్లు గంగూలీ, సుకన్య, మహేష్, రమేష్, శ్రీకాంత్, గౌరీ రమీజా, స్థానిక సర్పంచ్. ప్రభావతి, కార్యకర్తలు. రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో అదనపు సీట్లు కేటాయించాలి

### – ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. నగేష్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కరువుకు నిలయమైన, మాది గల జనాభా అత్యధికంగా ఉన్న ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025- 26 విద్యా సంవత్సరానికి అదనపు సీట్లు కేటాయించి.... పేద మాదిగ విద్యార్థులందరికీ సీట్లు కేటాయించాలని ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏం. నగేష్ శుక్రవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని, గురుకుల సొసైటీ అధికారులను కోరారు. 2025 -26 విద్య సంవత్సరానికి ఐదవ తరగతి ప్రవేశాలకు, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష వేల మంది విద్యార్థి విద్యార్థులు రాశారని, అయితే మెరిట్, ర్యాంకు ఆధారంగా సీట్ల ఎంపిక జరగడంతో.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 18, 19, 20 మార్కులు వచ్చిన అనేకమంది పేద మాదిగ విద్యార్థులు సీట్లు రాకపోవడంతో....తమ తల్లిదండ్రులతో కలిసి.. గురుకులాల్లో సీట్లు ఇప్పించి ప్రవేశం కల్పించాలని... రోజూ డిసిఓ కార్యాలయం, ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన చుట్టూ తిరుగుతూ అర్జీలు ఇస్తున్నార న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరందరూ కూడా కూలి పనులు చేసుకుని... తమ పిల్లలను ప్రైవేట్ చదువులు చెప్పించలేని పేద మాదిగ లేనని.... గురుకులాల్లో సీట్లు రాకపోతే వారి పిల్లలు ఉన్నత చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని అదనపు తరగతుల నిర్వహణకు, వసతులు ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈ ఏడాది నుంచి అదనపు సీట్లు పెంచి.... పేదరికం ఆధారంగా మాదిగ విద్యార్థులందరికీ... ఉచిత విద్య, వసతి సౌకర్యం కల్పించి... ఉన్నత చదువులు చదువుకునేలా జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ చొరవ చూపాలని ఎం. నగేష్ విజ్ఞప్తి చేశారు.

## వాతావరణ ఆధారిత పంటల బీమా ప్రీమియం గడువు పొడిగించాలి

### – ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రకటించిన ప్రధాన మంత్రి ఫసల్ భీమా వాతావరణ ఆధారిత పంటల బీమా ప్రీమియం గడువును ఈనెల 30 వరకు పొడిగించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పంటల భీమా నమోదు చేసుకోమని అధికారులు చెబుతున్న రైతులు ఎక్కడ చెల్లించాలో తెలియక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని, ప్రభుత్వం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రీమియం చెల్లింపు దానిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.కరువు జిల్లాలో పంటలు సాగు చేయడానికి ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న రైతాంగానికి పంటల భీమా చెల్లించడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో ఉన్న ఉచిత పంటల భీమా రద్దుచేసి ప్రధానమంత్రి ఫసల్ భీమా అమలు చేయడం వల్ల రైతులు బీమా ప్రీమియం చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన బీమా ప్రీమియం వేరుశనగ ఎకరాకు రూ. 640 లు, పత్తి ఎకరాకు రూ. 1900, చీని పంటకు రూ .2750 ఎకరాకు, టమోటా కు ఎకరాకు రూ .1600 ఇలా అన్ని పంటలకు బీమా ప్రీమియం చెల్లించలేక పంటల బీమా లో రైతులు చేరలేక తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రధానమంత్రి ఫసల్ బీమా ప్రీమియం రద్దుచేసి ఉచిత పంటల బీమా పథకం అమలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రభుత్వమే చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రజాస్వామ్య పాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండల పరిధిలోని పసులూరు గ్రామంలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి" కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందచేశారు.

### రూ.8 లక్షల తో నీటి పైప్ లైన్ ఏర్పాటు

### – ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



పసులూరు గ్రామస్థులుతో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో మండల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఎస్సి కాలనీలో నీటి సమస్య గురించి గ్రామస్తులు తెలిపారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ రూ.8 లక్షల రూపాయల వ్యయంతో ఎస్సి కాలనీ లో నీటి సరఫరా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు తెలిపిన వివిధ సమస్యలు పరిష్కరించాలని అధికారులు కు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశించారు. పారిశుధ్యం పై ఎప్పటికప్పుడు శ్రద్ధ ఉంచాలని సూచించారు. అలాగే విద్యుత్ సరఫరా వైర్లు వేలాడుతుంటే సమస్య పరిష్కారం కోసం ఇంటర్మీడియట్ స్తంభం ఏర్పాటు చేయాలని విద్యుత్ ఎ.ఇ. కి ఆదేశించారు.



కొత్తూరు పాఠశాల ఉన్నతీకరణ జరిగిన సందర్భంగా విద్యార్థులకు బోధన విషయంలో ఆటస్థలం కేటాయించడంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలేని సురేంద్రబాబు తో చర్చిస్తున్న గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డేగవత్ రవీంద్రనాథ్.

అనంతపురం విద్య మేజర్ న్యూస్